Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 214 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 31-08-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరైన ముఖ్యమంత్రి
- మొన్న ప్రభుత్వం దిగిపోవడంలో కమ్యూనిస్టుల పాత్ర ఉందన్న రేవంత్ రెడ్డి
- అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు పెద్దగా సహకరించరని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- రిజర్వేషన్లపై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయం
- కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని కేబినెట్ నిర్ణయం
- క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్ గోపీనాథ్: రేవంత్ రెడ్డి

# అధికారం నుంచి దించడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారు



ప్రభుత్వాలు దిగిపోవడానికి కమ్యూనిస్టులు బాగా ఉపయోగపడతారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏ ప్రభుత్వం దిగిపోయినా, ఆ ప్రభుత్వం పోవడానికి కమ్యూనిస్టు సోదరులే కారణమని నేను బలంగా నమ్ముతున్నాను. గత ప్రభుత్వం దిగిపోవడంలో వారి పాత్ర ఎంతో ఉంది" అని అన్నారు.అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు పెద్దగా సహకరించకపోయినా, అధికారం నుంచి దించడానికి మాత్రం పూర్తిగా సహకరిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. మొన్న జరిగిన అధికార మార్పిడిలో కూడా, అధికారంలో ఉన్న వ్యక్తిని (కేసీఆర్‌ను ఉద్దేశించి) దించడానికి కమ్యూనిస్టు సోదరులు సంపూర్ణంగా సహకరించారని ఆయన పేర్కొన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి గురించి మాట్లాడుతూ, ఆయన తన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలోని దురాచరాలను రూపుమాపేందుకు ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మొదటి తరంలో సురవరం ప్రతాప్ రెడ్డి, బూర్గుల రామకృష్ణరావు పాలమూరు జిల్లాకు గొప్ప పేరు తెచ్చారని

మిగతా 2లో

ప్రభుత్వాలు దిగిపోవడానికి కమ్యూనిస్టులు బాగా ఉపయోగపడతారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏ ప్రభుత్వం దిగిపోయినా, ఆ ప్రభుత్వం పోవడానికి కమ్యూనిస్టు సోదరులే కారణమని నేను బలంగా నమ్ముతున్నాను. గత ప్రభుత్వం దిగిపోవడంలో వారి పాత్ర ఎంతో ఉంది" అని అన్నారు.అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు పెద్దగా సహకరించకపోయినా, అధికారం నుంచి దించడానికి మాత్రం పూర్తిగా సహకరిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. మొన్న జరిగిన అధికార మార్పిడిలో కూడా, అధికారంలో ఉన్న వ్యక్తిని (కేసీఆర్‌ను ఉద్దేశించి) దించడానికి కమ్యూనిస్టు సోదరులు సంపూర్ణంగా సహకరించారని ఆయన పేర్కొన్నారు.

# పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు అత్యంత కీలకం: చంద్రబాబు

- రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు: సీఎం చంద్రబాబు
- రాష్ట్ర అభివృద్ధికి కొందరు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శ
- కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా జలాలు విడుదల..
- పరమసముద్రం చెరువు వద్ద జలహారతి
- రాయలసీమకు నీళ్లొస్తే వైసీపీకి అస్సలు జీర్ణం కావడం లేదని ధ్వజం



అమరావతి: పోలవరం- బనకచర్ల పూర్తయితే రెండు రాష్ట్రాలకు ఎంతో ఉపయోగం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాజకీయం అంటే రౌడీయిజం కాదని అన్నారు. సిఎం మీడియాతో మాట్లాడుతూ.. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అని కొనియాడారు. నదుల అనుసంధానంతో కరువు ఉండదని, తెలంగాణ నేతలు ఈ విషయాన్ని గ్రహించాలని తెలియజేశారు. వైసిపి విష వృక్షంగా తయారైందని, ఏ మంచి పని చేసినా వైసిపి దానిపై విష ప్రచారం చేస్తుందని విమర్శించారు.పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు అత్యంత కీలకమని, పోలవరం- బనకచర్ల పూర్తి చేస్తే కరువు అనే సమస్య ఉండదని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు నదుల అనుసంధానం అవసరమని, మంచి పనులు చేస్తుంటే కొందరు అడ్డుకుంటున్నారని, కొందరు విషవృక్షంలా మారి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. కుప్పం లో రప్పా రప్పా రాజకీయం చేయాలనుకున్నారని, పులివెందుల, ఒంటిమిట్టలో ఏం జరిగిందో అందరూ చూశారని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాష్ట్ర అభివృద్ధి అనే యజ్ఞాన్ని అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల్లా తయారయ్యారు. ప్రతి మంచి పనికీ తప్పుడు ప్రచారాలతో అడ్డంకులు సృష్టిస్తున్నారు. చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో మాతో పోటీ పడాలి తప్ప, ఇలాంటి కుట్ర రాజకీయాలు చేయడం సరికాదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్ష వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాల కుప్పం ప్రజల కలను సాకారం చేస్తూ, హంద్రీ-నీవా

మిగతా 2లో

# కూటమి 15 ఏళ్లు కొనసాగాలి... జనసేన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన పవన్!


- విశాఖలో 'సేనతో సేనాని' సభలో పవన్ కల్యాణ్ కీలక ప్రసంగం
- సామాన్యుడి కోపం నుంచే జనసేన పార్టీ ఆవిర్భవించిందని వెల్లడి
- దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రకటన
- రాష్ట్రానికి 15 ఏళ్ల రాజకీయ స్థిరత్వం అవసరమని స్పష్టీకరణ



రాష్ట్రానికి 15 ఏళ్ల రాజకీయ స్థిరత్వం అవసరమని స్పష్టీకరణ 2030 నాటికి బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేస్తానని హామీ వీరమహిళలకు పార్టీ పదవుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న పవన్ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక విజయం తర్వాత జనసేన పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్పష్టత ఇచ్చారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే దశాబ్దకాలానికి యువ నాయకత్వాన్ని సిద్ధం చేయడమే లక్ష్యంగా కీలక కార్యాచరణను ప్రకటించారు. విశాఖపట్నంలో నిర్వహించిన 'సేనతో సేనాని'

మిగతా 2లో

# అమెరికా సుంకాలు చట్టవిరుద్ధం



న్యూయార్క్ : భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాల విధింపు విషయంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చర్య అనుచితం అని అమెరికా ఫెడరల్ అప్పీల్ కోర్టు తెలిపింది. ప్రెసిడెంట్ ట్రంప్ ఈ విషయంలో అత్యవసర అధికారాలను వాడుకోవడం చట్ట విరుద్ధమని శుక్రవారం ఈ కోర్టు తెలిపింది. అయితే టారిఫ్ విధింపు జరిగినందున ప్రస్తుతానికి యధాతథ స్థితి ఉంటుందని కోర్టు పేర్కొంది. అక్టోబర్ నెల మధ్య వరకూ ఈ పెంచిన సుంకాల అమలునకు అనుమతిని ఇస్తున్నట్లు కోర్టు తెలిపింది. దాదాపుగా ప్రతి దేశంపై కూడా వదలకుండా టారీఫ్‌ల మోతకు దిగడం చట్ట వ్యతిరేకం అని ఫెడరల్ సర్క్యూట్ సంబంధిత యుఎస్ కోర్టు ఆఫ్ అప్పీల్స్ స్పందించింది. అయితే ట్రంప్ ఈ చర్యలను అమెరికా ఆర్థిక రంగ రక్షణ ప్రాకారం నిర్మించే క్రమంలో చేపట్టిన చర్యలుగా భావిస్తున్నామని కూడా తక్షణం ఈ సుంకాల నిషేధంపై

మిగతా 2లో



# బిసి రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెడతాం: శ్రీధర్ బాబు

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయంపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీధర్‌బాబు ) తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ(బిఎసి) సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం నివేదికపై ఆదివారం అసెంబ్లీలో చర్చ జరుగుతుందని అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లును ఆదివారం సభలో ప్రవేశపెడతామన తెలిపారు.
కాళేశ్వరంపై బిఆర్ఎస్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు నిర్ణయం స్పీకరే తీసుకుంటారని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే నాలుగైదు రోజుల సమయం తర్వాత సభను నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేస్తామని అన్నారు

# ఉగ్రవాదానికి క్రిప్టో కరెన్సీ ఉపయోగిస్తున్న పాకిస్థాన్...



జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చేందుకు పాకిస్థాన్ సరికొత్త, అత్యంత ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకుంది. ఇప్పటివరకు హవాలా, నార్కోటిక్స్, నకిలీ కరెన్సీ వంటి పాత పద్ధతులపై ఆధారపడిన పాక్, ఇప్పుడు వాటిని పక్కనపెట్టి క్రిప్టోకరెన్సీ ద్వారా గుట్టుచప్పుడు కాకుండా నిధులు పంపుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. గత నెలలో జమ్మూకశ్మీర్ రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) జరిపిన దాడుల్లో ఈ డిజిటల్ కుట్ర బట్టబయలైంది. దేశంలో ఉగ్రవాదానికి క్రిప్టో నిధులు అందుతున్నట్లు నిర్ధారణ కావడం ఇదే మొదటిసారి. గత నెలలో ఎస్ఐఏ నిర్వహించిన సోదాల్లో కీలకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దర్యాప్తులో, సరిహద్దుల నుంచి కశ్మీర్‌లోని ఉగ్రవాదులకు క్రిప్టోకరెన్సీ రూపంలో నిధులు అందుతున్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. "దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడటంలో మా నిబద్ధతకు ఈ సోదాలే నిదర్శనం" అని ఎస్ఐఏ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.సాధారణంగా హవాలా వంటి మార్గాల్లో నిధులు పంపినప్పుడు, దర్యాప్తు సంస్థలకు ఏదో ఒక దశలో


మిగతా 2లో



2లో

# వైద్య కోర్సుల సీట్లు ఖాళీగా ఉండిపోరాదు: సుప్రీం కోర్టు

# శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరు.



న్యూఢిల్లీ : దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం, శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కానీ, శత్రువులు కానీ ఉండరని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రణరంగంలో ఆత్మ నిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం

మిగతా 2లో

# అది పిసి ఘోష్ కాదు.. పిసిసి ఘోష్ కమిషన్: కెటిఆర్



అసెంబ్లీ సమావేశాల్లో తమకు మాట్లాడే అవకాశం ఇస్తే వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ సంక్షేమానికి కెసిఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ శాసనసభ లోపల, వెలుపల బిఆర్ఎస్ ఆందోళనలతో హోరెత్తించింది. కెటిఆర్ నాయకత్వంలో గన్‌పార్క్ దగ్గర యూరియా కోసం బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు ఖాళీ యూరియా బస్తాలను ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'గణపతి బప్పా మోరియా.. కావాలయ్యా యూరియా',

మిగతా 2లో

# అధికారం నుంచి దించడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారు

, రెండో తరంలో జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వంటి వారు రాజకీయాల్లో రాణించారని అన్నారు.రాజకీయం అంటేనే అధికారం అన్నట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉంటాం కానీ ప్రతిపక్షంలో ఉండలేమన్నట్లుగా కొందరు ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. కానీ కమ్యూనిస్టులు మాత్రం ఎన్ని సంవత్సరాలైనా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారని అన్నారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం ఒక గొప్ప బాధ్యత అని ఆయన అన్నారు.ప్రస్తుతమున్న విపత్కర పరిస్థితుల్లో విపక్షాలన్నీ ఏకం కావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులే కాదు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనుకునేవాళ్లంతా కదలాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో సీఎం పాల్గొన్నారు. ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును తొలగించే ప్రమాదకర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయని రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా దానికి కారణం కమ్యూనిస్టులే అంటూ వ్యాఖ్యానించారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసన సభలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు సంతాప తీర్మానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్ గోపీనాథ్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థి దశలో రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉన్నారని, 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌కు విశ్వాసమిత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు




ఉండేవని గుర్తు చేశారు. విద్యార్థినేతగా, ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని, మాగంటి గోపీనాథ్ తనకు మంచి మిత్రుడు, సన్నిహితుడు అని రేవంత్ తెలియజేశారు. 2014, 2018, 2023లో ఎంఎల్ఏగా గోపీనాథ్ గెలిచి హ్యాట్రిక్ సాధించారన్నారు. గోపీనాథ్ అకాల మరణం ఆయన కుటుంబం, ప్రజలకు తీరనిలోటు అని అన్నారు. మాగంటి గోపీనాథ్ కుటుంబానికి అండగా నిలవాలన్నారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో ట్విస్ట్ ఇచ్చింది..కాంగ్రెస్ పార్టీ. ఎమ్మెల్సీ రేసు నుంచి అనూహ్యంగా మీర్ అమీర్ అలీఖాన్‌ను తప్పించిన హస్తం పార్టీ..ఊహించని విధంగా ఆ స్థానంలో వెటరన్ క్రికెటర్, మాజీ ఎంపీ మహ్మద్ అజారుద్దీన్‌ను ఎంపిక చేసింది. దీంతో ఒక్కసారిగా ఆసక్తికరమైన చర్చ మొదలయింది.%గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో ట్విస్ట్ ఇచ్చింది..కాంగ్రెస్ పార్టీ. ఎమ్మెల్సీ రేసు నుంచి అనూహ్యంగా మీర్ అమీర్ అలీఖాన్‌ను తప్పించిన హస్తం పార్టీ..ఊహించని విధంగా ఆ స్థానంలో వెటరన్ క్రికెటర్, మాజీ ఎంపీ మహ్మద్ అజారుద్దీన్‌ను ఎంపిక చేసింది. దీంతో ఒక్కసారిగా ఆసక్తికరమైన చర్చ మొదలయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తానే కాంగ్రెస్ అభ్యర్థినంటూ మాజీ ఎంపీ అజారుద్దీన్ ప్రకటించుకున్నారు. మరోవైపు అధిష్టానం కూడా మైనారిటీ కోటాలో ఆయనకే సీటు ఇవ్వడం ఖాయమని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా ఇప్పుడు ఆయనకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టింది పార్టీ. దీంతో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరై ఉంటారు? అనే సస్పెన్స్‌కు తెరలేచింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు..ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది.ఈ నేపథ్యంలో అనూహ్యంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే లిస్ట్‌లో అమీర్ అలీ ఖాన్ పేరు తొలగించి..అజారుద్దీన్‌కు స్థానం కల్పించింది ప్రభుత్వం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్సీగా అజారుద్దీన్ ఎంపిక ఆసక్తికరంగా మారింది.కాంగ్రెస్ పార్టీ నిర్ణయంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం టికెట్ రేస్‌లో ఉన్న అజారుద్దీన్ పోటీ నుంచి తప్పుకున్నట్టే. దీంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ పేరు లేటెస్ట్‌గా తెరపైకి వచ్చింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి మజ్లిస్ అభ్యర్థిగా పోటీచేసిన నవీన్ యాదవ్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ ఓటర్లు కీలకంగా ఉన్న నేపథ్యంలో మజ్లిస్ పార్టీ మద్దతు కూడా తప్పనిసరి.

# పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు అత్యంత కీలకం: చంద్రబాబు

కాలువ ద్వారా కృష్ణా జలాలను నియోజకవర్గానికి తీసుకువచ్చిన చారిత్రక సందర్భంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాయలసీమకు నీళ్లు వస్తుంటే వైసీపీ నేతలకు ఏమాత్రం జీర్ణం కావడం లేదని, వారిది నాటకాలు ఆడే నైజమైతే, తమది నీళ్లు తెచ్చి ప్రజల దాహార్తి తీర్చే విధానమని ఆయన స్పష్టం చేశారు.శనివారం కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం చెరువు వద్దకు చేరుకున్న కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంప్రదాయ పంచెకట్టులో వేదమంత్రోచ్చారణల మధ్య పసుపు, కుంకుమలు సమర్పించి ఘనంగా జలహారతి ఇచ్చారు. అంతకుముందు, తన నివాసం నుంచి మహిళలు, రైతులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. "నన్ను ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి అక్కున చేర్చుకున్న నా కుప్పం ప్రజల రుణం తీర్చుకునే అవకాశం దక్కింది. కుప్పం చివరి భూములకు కృష్ణా జలాలను తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. 2028లో కృష్ణా పుష్కరాలు వస్తే, కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే పండుగ వచ్చింది" అని ఆనందం వ్యక్తం చేశారు.వైసీపీ హయాంలో నీటితో డ్రామాలుదివంగత ఎన్టీఆర్ సంకల్పించిన రాయలసీమ సస్యశ్యామల స్వప్నాన్ని తాము నిజం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. "సీమలో పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించిన దుస్థితిని నేను చూశాను. అందుకే 1999లోనే హంద్రీ-నీవాకు శ్రీకారం చుట్టాను. 2014-19 మధ్య మా ప్రభుత్వ హయాంలో సీమ సాగునీటి ప్రాజెక్టులపై రూ. 12,441 కోట్లు ఖర్చు చేస్తే, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 2 వేల కోట్లు మాత్రమే వెచ్చించి చేతులు దులుపుకుంది. ఎన్నికల ముందు గేట్లకు రంగులేసి, బయటి నుంచి నీళ్లు తెచ్చి వదిలి డ్రామాల ఆడారు. వారు విమానం ఎక్కేలోపే ఆ నీళ్లు ఇంకిపోయాయి. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ, అసాధ్యాలను సుసాధ్యం చేయడంలో ఎన్డీఏ దిట్ట" అని ఎద్దేవా చేశారు.సీమలో కరవును తరిమికొడతాంనీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం అని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రూ. 3,850 కోట్లు మంజూరు చేసి, కాలువల విస్తరణ పనులు పూర్తి చేసిందని చంద్రబాబు వివరించారు. "నాలుగు నెలల్లోనే 40 టీఎంసీల నీటిని తీసుకొచ్చి, పది రిజర్వాయర్లను నింపాం. దీనివల్ల సీమలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వచ్చే ఏడాదికల్లా చిత్తూరు జిల్లాలోని పీలేరు, పుంగనూరు, చంద్రగిరి వంటి చివరి నియోజకవర్గాలకూ నీరందిస్తాం. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార-పెన్నా నదులను అనుసంధానిస్తే రాయలసీమలోనే కాదు, రెండు తెలుగు రాష్ట్రాల్లో కరవు అనే మాటే వినిపించదు. ఈ విషయాన్ని తెలంగాణ నేతలు కూడా అర్థం చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.'రప్పా రప్పా' రాజకీయాలు కుదరవని, మొన్నటి ఎన్నికల్లో పులివెందుల ప్రజలే దానికి సమాధానం చెప్పారని చురకలంటించారు. 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లను అన్ని విధాలా ఆదుకుంటామని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కుప్పంలో హిందాల్కో వంటి 12 పరిశ్రమల రాకతో వేలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రపంచంలోని అత్యుత్తమ టెక్నాలజీని కుప్పానికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. మెగా డీఎస్సీ, పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, దీపం పథకం వంటి హామీలను నెరవేరుస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ హంద్రీ-నీవా సుజల ప్రవంతి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గానికి చేరుకున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఇది ఒక మరిచిపోలేని రోజని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు.శనివారం పరమ సముద్రం సమీపంలో కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన నా సొంత గడ్డ కుప్పంలో కృష్ణా జలాలు పారించడం నా జీవితంలో అత్యంత సంతోషకరమైన విషయం. 1999లో నా చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తిచేసి, ఈరోజు కుప్పానికి కృష్ణమ్మను తీసుకురావడం వెనుక ఎన్నో ఏళ్ల కృషి, పట్టుదల ఉన్నాయి" అని పేర్కొన్నారు.ప్రాజెక్టు పూర్తి చేసే క్రమంలో ఎన్నో అవాంతరాలు, సవాళ్లను ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ, పట్టుదలతో సంకల్పాన్ని నెరవేర్చామని తెలిపారు. "గత నెలలో మల్యాల నుంచి నీటిని విడుదల చేసి రాయలసీమ జిల్లాలకు నీరందించాం. ఇప్పుడు 738 కిలోమీటర్లు ప్రయాణించి చిత్తూరు జిల్లాలోని చిట్టచివరి ఆయకట్టు అయిన కుప్పానికి కృష్ణమ్మ చేరడంతో రైతుల కళ్లల్లో ఆనందం చూసి నాకు ఎంతో సంతృప్తి కలిగింది" అని ఆయన వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.

# ఉగ్రవాదానికి క్రిప్టో కరెన్సీ ఉపయోగిస్తున్న పాకిస్థాన్...

నిధుల జాడ (మనీ ట్రయల్) దొరికేది. ఈ ఆధారాలతోనే గతంలో అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్‌కు సంబంధం ఉందని భారత ఏజెన్సీలు నిరూపించగలిగాయి. కశ్మీర్‌లో వేర్పాటువాదుల వెన్ను విరవడంలో వారి నిధుల మార్గాలను అడ్డుకోవడం కీలక పాత్ర పోషించింది. అయితే క్రిప్టో లావాదేవీలు చాలావరకు అజ్ఞాతంగా జరుగుతాయి. పంపినవారు, అందుకున్నవారి వివరాలు సులభంగా గుర్తించలేం. దీంతో దర్యాప్తు సంస్థలకు నిధుల మూలాలను కనిపెట్టడం పెనుసవాల్‌గా మారింది. ఈ ఏడాది మార్చి 2025లో పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా "పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్" ఏర్పాటు చేయడం గమనార్హం.అంతేకాకుండా, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబంతో సంబంధాలున్న "వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్" అనే క్రిప్టో సంస్థతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పాకిస్థాన్ బాహ్య ప్రపంచానికి చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఉగ్ర నిధులను సులభతరం చేసే కుట్ర దాగి ఉందని భారత ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి.ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, సామాజిక మాధ్యమాలు, వర్చువల్ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్నారని ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) కూడా తన నివేదికలో హెచ్చరించింది. 2019లో హమాస్ ఉగ్రవాద సంస్థ తొలిసారిగా క్రిప్టో ద్వారా విరాళాలు సేకరించడం మొదలుపెట్టింది. గత ఏడాది జరిగిన రామేశ్వరం కేఫ్ పేలుడు (2024), పుల్వామా దాడి (2019) వంటి కేసుల దర్యాప్తులోనూ ఉగ్రవాదులు క్రిప్టో వ్యాలెట్లు, చైనీస్ యాప్‌లు, డార్క్‌నెట్‌ను వాడుతున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) గుర్తించింది.

# శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరు..

ఉగ్రదాడి ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు , ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోడీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు."ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా .. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదు. మనరైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక, రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోంది. స్వావలంబన్ అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మనరక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇప్పుడది రూ.24 వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే భారత్ ఒక కొనుగోలు దారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్షాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు%%% దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదు. " అని మంత్రి పేర్కొన్నారు. భారత్‌ను మిత్రదేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఐదేళ్ల తరువాత తొలిసారి ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కొనసాగుతున్న అల్పపీడనం.. మరో నాలుగు రోజులు వర్షాలు

హైదరాబాద్: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని, దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి నైరుతి వైపునకు ఒంగి ఉందని ఈ ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.ఈ క్రమంలో ఆదివారం కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.



## కూటమి 15 ఏళ్లు కొనసాగాలి... జనసేన

## భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన పవన్!

కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికి సుస్థిర పాలన అందించేందుకు ప్రస్తుత ఎన్డీయే కూటమి కనీసం 15 ఏళ్ల పాటు కొనసాగాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సామాన్యుడి కోపం నుంచే జనసేన పుట్టింది జనసేన పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న స్ఫూర్తిని పవన్ కల్యాణ్ కార్యకర్తలతో పంచుకున్నారు. "ఇది ఏదో కులం, కుటుంబం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు. ఒక సగటు మనిషి గుండెల్లో రగిలే కోపం నుంచి, ఆవేదన నుంచి పుట్టిన పార్టీ జనసేన" అని ఆయన అన్నారు. గడిచిన 11 ఏళ్లలో తన వ్యక్తిగత జీవితాన్ని, సినిమాలను పక్కనపెట్టి కేవలం పార్టీ కోసమే జీవించానని గుర్తుచేసుకున్నారు. సినీ నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని అన్నారు. ఎన్నో అవమానాలు, కష్టనష్టాలు ఎదురైనా సిద్ధాంతాలకు కట్టుబడి నిలబడటం వల్లే చారిత్రక విజయం సాధ్యమైందని, పోటీ చేసిన ప్రతీచోటా గెలిచి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించామని తెలిపారు. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం, ఏజెన్సీలో గిరిజనుల కష్టాలు తీర్చడం వంటివి తనకు ఆత్మసంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. కేవలం సిద్ధాంతాలపై నమ్మకం ఉన్నవారే నేటికీ తనతో కలిసి నడుస్తున్నారని పవన్ స్పష్టం చేశారు.పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పవన్ కల్యాణ్ ఒక స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించారు. దసరా పండుగ తర్వాత 'త్రిశూల్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీలోని ప్రతి క్రియాశీల సభ్యుడిని నేరుగా పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం చేస్తామని వివరించారు. దీని కోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే పదేళ్లలో యువతను బలమైన నాయకులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, 2030 నాటికి అనేకమంది శక్తివంతమైన నాయకులను రాష్ట్రానికి అందిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న వీరమహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పదవుల్లో వారికి 33 శాతం కేటాయిస్తామని ప్రకటించారు. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం ఉంటే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని యువతకు పిలుపునిచ్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ స్థిరత్వంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మనం బలహీనపడితే రాష్ట్రంలో మళ్లీ అరాచక పాలన వస్తుంది. కాబట్టి ఈ కూటమి చాలా కాలం కొనసాగాలి. రాష్ట్రానికి వచ్చే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం చాలా అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. భాగస్వామ్య పక్షాల మధ్య చిన్న చిన్న సమస్యలు తలెత్తితే వాటిని సామరస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. 2019-24 మధ్య కాలంలో తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఎన్నడూ ప్రధాని లేదా హోంమంత్రి సహాయం కోరలేదని, ఆత్మగౌరవంతోనే నిలబడ్డామని గుర్తుచేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని, తాను విప్లవ మార్గాన్ని ఎంచుకోలేదని పవన్ పేర్కొన్నారు.

## అది పిసి ఘోష్ కాదు.. పిసిసి ఘోష్

## కమిషన్: కెటిఆర్

'రేవంత్ దోషం.. రైతన్నకు మోసం' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు, రైతుల సమస్యలపై చర్చించడానికి కనీసం 15 రోజుల పాటు లేదంటే అంతకంటే ఎక్కువ రోజులు అసెంబ్లీ నిర్వహించినా చర్చలో పాల్గొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాలతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి గానీ అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఇవ్వాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా తాము స్పష్టమైన సమాధానం చెబుతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వేసింది పిసి ఘోష్ కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పిసిసి ఘోష్ కమిషన్ అని ఎద్దేశా చేశారు. రాష్ట్రంలో తీవ్రమవుతున్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలని పేర్కొన్నారు. అసమ్మతి ఎంఎల్ఎల అంశంలో స్పీకర్ తీసుకునే నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని తెలిపారు.

## అమెరికా సుంకాలు

## చట్టవిరుద్ధం: ఫెడరల్ కోర్టు

స్పందించలేదు. అయితే ప్రెసిడెంట్ అపరిమిత అధికారాలపై చట్టసభలు ఏమైనా చర్య తీసుకుంటే తప్పితే ఈ టారీఫ్‌లపై ఏమి చేయలేమని పేర్కొంటూ ఇవి చట్టవిరుద్ధం అని తేల్చారు. ఈ విషయంపై పరస్పర వ్యాజ్యాలకు సుప్రీంకోర్టు వరకూ వెళ్లవచ్చునని పేర్కొన్నారు.ప్రెసిడెంట్ ఈ టారీఫ్‌లకు దిగాలనుకున్నారు. దిగారు. ట్రంప్ సుంకాలు అక్రమం అంటూ ఏడుగురు న్యాయమూర్తులు, ఆర్థిక పరిధిలో సక్రమమే అని నలుగురు జడ్జిలు వెలువరించిన ఈ 7: 4 తీర్పు క్రమంలో ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ట్రంప్ అధికార యంత్రాంగం సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు సిద్ధం అయింది. ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు అమలులోకి వచ్చాయి. ఈ దశలో వీటిపై పునరాలోచన కానీ, సమీక్ష కానీ ఎత్తివేతలు లేదా ఉపసంహరణలు కానీ జరిగితే అది అమెరికాకు , అమెరికా ఆర్థిక రంగానికి తీవ్రస్థాయి ఇబ్బందికరమే కాకుండా తీవ్రసంక్షోభానికి దారితీస్తుందని ఈ తీర్పుపై ట్రంప్ తక్షణం స్పందించారు. మన తయారీదారులను , రైతులను అణగదొక్కేందుకు మిత్రదేశాలు నుంచి కానీ శత్రుదేశాల నుంచి కానీ భారీ స్థాయిలో సాగుతోన్న టారీఫ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు ఈ చర్యకు దిగామని, దీనిని నిలిపివేస్తే , టారీఫ్‌లకు బ్రేక్ వేస్తే అది అమెరికా ఆర్థిక నాశనానికి దారితీస్తుందని ట్రంప్ హెచ్చరించారు.

## ఉక్రెయిన్ మాజీ స్పీకర్

## పరుబి దారుణ హత్య

కీవ్ : ఉక్రెయిన్ పార్లమెంట్ మాజీ స్పీకర్ ఆండ్రీ పరుబిని శనివారం గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు.ఈ ఘటన లివివ్ నగర శివార్లలోని ఫ్రాంకివికియిలో జరిగింది. ఇది అత్యంత క్రూరమైన హత్య అని ఉక్రెయిన్ అధ్యక్షులు ఈ చర్యను ఖండించారు. ఆయన మృతిని నిర్ధారించారు. స్థానిక వార్తా సంస్థల కథనం ప్రకారం మధ్యాహ్నం ఈ హత్య జరిగింది. పరూబి ఉక్రెయిన్ దేశ వ్యవహారాలలో కీలక పాత్ర పోషించారు. యూరోమైడన్ రెవెల్యూషన్‌లో చురుగ్గా వ్యవహరించారు.రష్యాతో సన్నిహిత సంబంధాలుండాలనే కొన్ని శక్తులను ఆయన తీవ్ర స్థాయిలో ప్రతిఘటించారు. తమకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓ రాజకీయ ప్రముఖుడిని ఎవరో కాల్చి వేశారని చెప్పారని, తాము అక్కడికి వెళ్లగా ఆయన మాజీ స్పీకర్ అని నిర్ధారించామని లివిన్ పోలీసు అధికారులు తెలిపారు. ఈ నేత కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలియచేస్తున్నట్లు జెలెన్‌స్కీ ఓ ప్రకటన వెలువరించారు. ఘటనపై వెంటనే పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు, హంతకుల కోసం పోలీసు యంత్రాంగం గాలిస్తున్నట్లు జెలెన్‌స్కీ వివరించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాల

## దశాదిశ మార్చనుంది: మంత్రి తుమ్మల



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలనే బిఆర్ఎస్, బిజేపి కుట్రలను తిప్పికొట్టాలని మంత్రి తుమ్మల కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. శనివారం షేక్ పేటలో సీసీ రోడ్ ఓపెన్ జిమ్ ఇందిరాగాంధీ కమ్యూనిటీ హాల్‌కు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాల దశదిశ మార్చబోతుందని, రేవంత్ ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి బిఆర్ఎస్, బిజేపి జెండాలు పక్కన పెట్టీ రెండు పార్టీలు ఏకమై కాంగ్రెస్ పార్టీనీ ఓడించాలనీ పన్నే కుయుక్తులను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని జూబ్లీ హిల్స్ ఓటర్లు ఆశీర్వదించాలని మంత్రి తుమ్మల కోరారు.అబివృద్ధి సంక్షేమ పథకాలతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చక్కని పాలన చేస్తుంటే రాజకీయ స్వార్ధంతో బిఆర్ఎస్, బిజెపి ఉప ఎన్నికల బరిలో ప్రలోబాలతో కులాల కుంపట్లు పెట్టీ గెలవాలనే కుట్రలను వివేకవంతమైన చైతన్యవంతమైన జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని , జూబ్లీ హిల్స్ ఓటర్లు తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనుందని వెల్లడించారు

సత్యమేవ జయతే



## : పదవి విరమణ సభకు హాజరైన ఎస్. పి నారాయణ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ %డ% డీటీసీ ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘకాలం పాటు జిల్లాకు సేవలు అందిస్తూ పదవీ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ శ్రీ పి.వి. మురళీధర్ గారు మరియు కోర్ట్ లైసానింగ్ ఆఫీసర్‌గా సేవలు అందిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ బి. వీరన్న గారికి ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐ.పి.ఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు.

అదనపు ఎస్పీ శ్రీ పి.వి. మురళీధర్ ఎస్ఐ ర్యాంక్ నుండి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించడం జరిగింది. ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ మరియు అదనపు ఎస్పీగా పదోన్నతి పొందడం జరిగింది. 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సేవలు అందించడం జరిగింది.బి.వీరన్న పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభించారు. అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ.ఎస్.ఐ.గా, ఆపై ఎస్ఐగా పదోన్నతులు పొంది, మొత్తం 41 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న శ్రీ పి.వి. మురళీధర్ గారు మరియు శ్రీ బి. వీరన్న గారు పోలీస్ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. వారి అంకితభావం, నిబద్ధత, మరియు నిజాయితీ యువ పోలీస్ అధికారులకు స్ఫూర్తి అని అన్నారు. పోలీసులంటే ప్రజలకు భరోసా కల్పించే విధంగా వారిద్దరూ తమ విధులు నిర్వహించారని తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారి జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ మాట్లాడుతూ ఈ వీడ్కోలు సభను ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మరియు ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తన 38 ఏళ్ల పోలీస్ ప్రస్థానంలో ఎంతో మంది సహచరుల సహకారం లభించిందని, ఈ ప్రయాణంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇది ఎంతగానో సహాయపడిందని చెప్పారు. పోలీస్ శాఖలో పనిచేయడం ఒక గౌరవం అని, ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన సర్వీసులో తాను చేసిన మంచి పనులను, తన సహచరులు అందించిన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్నా అదనపు ఎస్పీ శ్రీ పి.వి. మురళీధర్ %డ% ఎస్ఐ బి. వీరన్న లకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , పరిగి డిఎస్పి శ్రీనివాస్ ,ఏఓ జోతిర్మని గారు,జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ ఇతర పోలీస్ అధికారులు, డి.పి.ఓ. సిబ్బంది మరియు పదవీ విరమణ పొందుతున్నా వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో, మానవత్వ కోనంలో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...




సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. శనివారం ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు.

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వాతి ని హత్య చేసిన మహేందర్ రెడ్డి ని ఉరిశిక్ష వేయాలి.. బేరి రాంచదర్ యాదవ్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మండలం కామారెడ్డి గూడ కు చెందిన స్వాతిని హత్య చేసిన నరరూప రాక్షసుడికి వెంటనే ఉరిశిక్ష విధించాలని బీసీ సంఘం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### గృహ నిర్మాణ జిల్లా అధికారి పిడి చలపతిరావు

సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని మంగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా గృహ నిర్మాణ అధికారి పిడి చలపతిరావు శనివారం సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ గృహ నిర్మాణంలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు దశలవారీగా లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా వస్తాయని మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఏఈ రమ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్,పంచాయత్ కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బివిఆర్ఐటి లో ఉన్నత విద్య అవకాశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు






సత్యమేవ జయతే/ నర్సాపూర్:నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఉన్నత విద్య అవకాశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ గ్లోబలీకరణలో విద్యార్థులు ఎలా ఉన్నత విద్యను ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియపరిచేందుకు, ఆస్ట్రేలియా విద్యావేత్తలతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆస్ట్రేలియా దేశానికి చెందిన ప్రొఫెసర్ బెన్ ,అరాచీ లీడర్స్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ బ్యాచిలర్ అప్, కౌంటింగ్ డిప్లమా ఆఫ్ కామర్స్ ప్రోగ్రాం పాల్గొని వారు మాట్లాడుతూ ఆస్ట్రేలియాలోని బ్రిస్బే న్లోని లీడర్స్ ఇనిస్టిట్యూట్ అందించే వివిధ విద్య ప్రోగ్రాములను వివరించారు. ఎంబీఏ, అగ్రి బిజినెస్, మాస్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ అగ్రికల్చర్ బిజినెస్ గురించి ప్రొఫెసర్ బేన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆస్ట్రేలియా యొక్క ముఖ్యంశాలైన పుష్కలంగా ఉద్యోగాలు అధిక జీవన నాణ్యత ఆయుర్దాయం ఎక్కువగా మానవ అభివృద్ధి సూచికలో ప్రపంచంలో ఐదవ స్థానం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో వాతావరణ మార్పు గురించి ఆస్ట్రేలియా వాతావరణ మార్పుల గురించి తెలియపరిచారు. ఆస్ట్రేలియాలో చాలా భూమి ఉన్నప్పటికీ ఎక్కువగా పొడిగా ఉంటుంది అన్నారు. పుష్కలంగా పచ్చదనం ఉంటుంది అయితే భారత ఉపఖండంలో తడి భూమిగా ఉన్న చాలా భూమి నీటి నిల్వ స్థలాలు అక్రమనకు గురవుతున్నందున రోజురోజుకు ఎండిపోతున్నాయని అన్నారు. అందువల్ల పర్యావరణాన్ని రక్షించడం పకృతిని కాపాడుకోవడం మన నైతిక బాధ్యత అని భవిష్యత్ తరాల కోసం పకృతిని నిలబెట్టడం వ్యవసాయ ,వ్యాపార, ఆర్థిక శాస్త్రాలపై ప్రపంచ సరళీకరణలు ఎలా ఉంటాయో వివరించారు. భారత విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలు మేనేజ్మెంట్ కోర్సుల ప్రాధాన్యతలు ప్రపంచస్థాయి వసతుల సదుపాయాల గురించి వివరించారు. కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సుల ద్వారా ప్రపంచ విద్య ,ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రాజు, జీఎస్ఎసి కోఆర్డినేటర్ శ్రీమతి ప్రణీత, ఎంబీఏ విభాగం హెచ్ వో డి డాక్టర్ ఐ నాగేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి నూతన భవనం నిర్మించాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి నూతన భవనం నిర్మించాలి

### వికారాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను భవనాన్ని నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి..ఎస్ ఫ్ ఐ..

### దామెర కిరణ్ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్బర్




జిల్లా కార్యదర్శి..సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్: భారత విద్యార్థి పరిరక్షణ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామరి కిరణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ విద్యాభ్యాసం చేయాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు సుమారుగా 600 మంది విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి అన్నారు ఎట్లా ఈ విద్యార్థులు విద్యాబోధన చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు మాతాలు గడుస్తున్నప్పటికీ ఇంటర్ విద్యార్థులకు ఇప్పటివరకు పుస్తకాలు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది వారు ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంత భవనం లేకపోవడంతో విద్యార్థులకు క్లాసుల నిర్వాహన సరిగా జరగడంలేదని అన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల యొక్క సమస్యలతో బాధపడుతున్నారని వారు అన్నారు మెస్ కాస్మోటిక్ చార్జీలు రాకపోవడం వల్ల విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందడం లేదని వారు అన్నారు పాఠశాలల్లో అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం భోజనం రుచికరంగా ఉండడం లేదని విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారమైన గుడ్డు అందించడం లేదని వారు అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో నాయకులు తేజ ఇస్మాయిల్ గౌస్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్స్ బిల్లు వెంటనే ఆమోదించాలి

### - బిసి బిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జై భారత్ సామాజిక విప్లవ రణభేరి హర్షం

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఎంతో కాలంగా భారతదేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి బీసీ రిజర్వేషన్ బిల్లు ఒక పరిష్కార మార్గమని, అంత ప్రాధాన్యత ఉన్న బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అంటే బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం అని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండింస్తున్నది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషన్ వేసి, బిసి ల లెక్కలు 56శాతంగా లెక్కించి, అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపి, అలాగే సత్వర అమలు కోసం ఆర్డినెన్స్ తెచ్చి రాష్ట్ర గవర్నర్ కి పంపడాన్ని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. బిసి బిల్లు అమలు చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి నిర్లక్ష్యం చేయడం తగదు. ఏ బిల్లు అయినా మూడు నెలల్లో క్లియర్ చేయాలనీ మన గౌరవ సుప్రీం కోర్టు




సూచించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అలసత్వం యావత్ దేశం మొత్తం గమనిస్తూనే విషయాన్ని కేంద్రం గుర్తించాలి. ఈ బిల్లును రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ప్రస్తుతం మన దేశం ముందున్నది. నిష్పక్షపాతంగా అన్నీ పార్టీలు ఈ బిసి బిల్లు ఆమోదానికి మద్దతు ఇవ్వాల్సిందే.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పశువులకు సైతం గణాంకాలు కల్గిన దేశంలో, భారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నట్టువంటి ఒక సముదాయపు గణాంకాలను చేపట్టకపోవడన్ని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తీవ్రంగా ఖండిస్తూన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి సంక్షేమంపైన శ్రద్ద చూపకపోవడం ముమ్మాటికి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా జై భారత్ సామాజిక విప్లవ రణభేరి భావిస్తుంది.బీసీ బిల్లు రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజనాల కోసం మరియు రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం కాదని, ఇది కేవలం బీసీల సంక్షేమం కోసం అనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి డిమాండ్ చేస్తున్నది. ఇక ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి బిల్లును ఆమోదించాలి. బిసి బిల్లును ఆమోదించడం అంటే యావత్ బిసి సమాజ అభివృద్ధిని కాంక్షించడమనే ఏకైక స్పృహతో వ్యవహరించాలని, బీసీ బిల్లు పై ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అది తీవ్రమైన దేశ సమస్యగా మారే ప్రమాదం ఉన్నదని జైభారత్ సామాజిక విప్లవ రణభేరి హెచ్చరిస్తున్నది.నిరంతర విప్లవాభినందనలతో...ఖధిజ్ఞాసి డా ముప్పారం ప్రకాశం,

రాష్ట్ర కన్వీనర్ ఖధిజ్ఞాసి జీవన్ జోయల్, కో– కన్వీనర్ జై భారత్ సామాజిక విప్లవ రణభేరి..

# బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంచలన నిర్ణయం ద్వారా 50% రిజర్వేషన్ సీలింగ్ (కోటా పరిమితి) ను సడలించడాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ దిశగా ప్రత్యేక జీవో (గవర్నమెంట్ ఆర్డర్) జారీ చేయడానికి సిద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ ను ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయనుంది.

**పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285కు సవరణ:**

పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) లో సవరణలు చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సవరణతో బీసీ వర్గాలకు పంచాయతీ రాజ్ ఎన్నికలలో అధిక రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంటుంది. ఈ సవరణ ద్వారా, బీసీ వర్గాలు ప్రాతినిధ్యం పెంచుకొని, వారికి మరింత స్థానం, అధిక అవకాశాలు కల్పించడానికి మద్దతు లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 50% సీలింగ్‌ను సడలించేందుకు చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టే నిమిత్తం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనితో, రిజర్వేషన్ల కోటా పరిమితిని నెమ్మదిగా పెంచవచ్చు. ప్రస్తుతం దేశంలో ఉన్న 50% రిజర్వేషన్ సీలింగ్ (పరిమితి) ను తొలగించడం ద్వారా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మరిన్ని అవకాశాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఆర్డినెన్స్ కు ఆమోదం లభించకపోవడంతో, జీవో (గవర్నమెంట్ ఆర్డర్) ద్వారా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జీవో ద్వారా, కొత్త రిజర్వేషన్ విధానాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ జీవో కోసం ప్రభుత్వ ఆమోదం ఇప్పటికే సిద్ధం అవుతోంది. ఈ జీవో అమలు చేయడం ద్వారా, తెలంగాణలో బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, పంచాయతీ ఎన్నికలలో మరింత ప్రాతినిధ్యం ఉంటుంది...

## పరిగి షాద్ నగర్ తాండూర్ నియోజకవర్గం పలు అభివృద్ధి పనుల గురించి సీఎం వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే లు..





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...పరిగి, షాద్ నగర్, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించిన రహదారులు మరియు పలు అభివృద్ధి పనుల గురించి పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి.శంకర్ తాండూర్ ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి అసెంబ్లీ హాల్లో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నియోజకవర్గాలకు సంబంధించిన కొందుర్గు-పరిగి లక్ష్మీదేవిపల్లి ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని కోరారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడంతో ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి ని ధన్యవాదములు తెలిపారు.

## భర్త మరణంతో రోడ్డున పడ్డ కుటుంబం, ప్రభుత్వ సహాయం కోసం ఆవేదన



సత్య మేవ జయతే. మనూర్మానూర్ మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన అక్తర్ బేగం, ఆరు నెలల క్రితం గుండెపోటుతో మరణించిన భర్త ఫకీర్ ముస్తఫా, నలుగురు ఆడపిల్లలతో రోడ్డున పడ్డారు. సొంత ఇల్లు లేక రేకుల షెడ్డులో నివసిస్తూ, ఆదాయం లేక పిల్లల చదువు, భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వం తమ పరిస్థితిని గుర్తించి ఇల్లు, పింఛన్, పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించాలని అక్తర్ బేగం విన్నవించారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలని, లేదంటే ఆడపిల్లల భవిష్యత్తు అంధకారంలో మిగిలిపోతుందని కోరారు.

## మనూర్ మండలంలో భారీ వర్షాలు: ప్రాణనష్టం లేదని తహాశీల్దార్




సత్య మేవ జయతే మనూర్శనివారం మనూర్ లోని స్థానిక కార్యాలయంలో తహాశీల్దార్ విష్ణు సాగర్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మనూర్ మండలంలో ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. గట్లింగంపల్లి, కమలాపూర్ చెరువులు నిండిపోయినప్పటికీ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని ఆయన పేర్కొన్నారు. పలుచోట్ల కూలిన ఇళ్లను పరిశీలించి, నష్టపోయిన వారికి పరిహారం అందించేందుకు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు

## పరామర్శించిన నారాయణ ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి



సత్య మేవ జయతే మనూర్నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన షమీమ్ బి భర్త ఉస్మాన్ మియా గారు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయ్యి ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్ యందు చికిత్స పొందుతున్నందున విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి ధైర్యాన్ని చెప్పి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితో పాటు ఏల్గోయి మాజీ సర్పంచ్ మరియు బి ఆర్ యస్ పార్టీ మనూర్ మండల అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మోహన్ రావు, వెంకట్ రావు, దిలీప్ రావు తదితరులు వున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిలా మహిళా అధ్యక్షురాలు శ్రీలత ప్రతాప్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్

సత్యమేవ జయతే - కొప్పునూరు కొప్పునూరు : చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులను పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిరుపేదల సంక్షేమం మరియు వారి అభివృద్ధి కొరకు పనిచేస్తుందని అందులో భాగంగానే నిజమైన నిరుపేద లబ్ధిదారులకు కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి గారు మంత్రివర్యులు జూపల్లి గారు మంజూరు చెయ్యడం జరిగిందని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వరాదని సూచించారు మరియు ఇండ్లు రాని వారు కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే వారికి కూడా ప్రతి పేదవారికి ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అగ్గన్నగారి శ్రీలత ప్రతాప్ రెడ్డి గారు జంగ బిచుపల్లి యాదవ్ గారు బంకిమీది చక్రధర్ రెడ్డి గారు మేడిపల్లి విష్ణుగారు వడ్డేమాన్ బిచ్చన్న గారు తగరం కాన్సిరం గారు తగరం కల్లు శ్రీనివాసులు గారు వడ్డే సురేష్ గారు వడ్డెమాన్ విష్ణు వర్మ గారు పసుల భరత్ గారు బూర్గుల వెంకటస్వామి గారు కత్తి వెంకటస్వామి గారు విష్ణు గారు నరసింహ గారు పసుల మధు గారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంధం వెంకటేష్ గారు తలారి నిర్మల గారు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కోర్టు సముదాయాలను జిల్లా కేంద్రంలోనే స్థలం కేటాయించాలని డిమాండు చేస్తూ విజయవంతమైన పౌర స్పందన సదస్సు

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : శనివారం రోజు జిల్లా కేంద్రంలోని హరిత హొటల్ లో అఖిలపక్షము న్యాయవాదులు ప్రజా సంఘాలు పౌర సంఘాలు కార్మిక విద్యార్థి సంఘాలు జరిపిన పౌర స్పందన సదస్సుకు అనూహ్యంగా న్యాయవాదులు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఏకగ్రీవంగా జిల్లా కోర్టు సముదాయం పిజేపి క్యాంపు లోనే ఏర్పాటు చేయాలని గతంలో రెవెన్యూ శాఖ నీటిపారుదల శాఖ నుండి 30 ఎకరాలు మాత్రమే స్వాధీనం చేసుకుందని నీటి శాఖకు ఉన్న ఇంకా 31 మిగిలే ఉందని ఇందులోనే రెవెన్యూ ఇతర శాఖలు ఇష్టం వచ్చినట్టు భవనాలు నిర్మించుకొని న్యాయ శాఖకు కేటాయించడం లేదని అనేక శాఖలో జరుగుతున్న అవినీతిని న్యాయశాఖ భయపెడుతుందన్న ఉద్దేశంతోనే న్యాయ శాఖను ఊరు అవుతల పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతపురం గుట్టల్లో నిర్మించాలని కుట్రలు పన్నుతున్నారని గతంలోనే ఈ కుట్రలను భగ్నం చేసే విధంగా నిరాహార దీక్షలు చేశామని ప్రభుత్వ హామీతో గద్వాల టౌన్ లోనే నిర్మిస్తామని ఒప్పుకున్నందుకు దీక్షల విరమించామని కలెక్టర్ గారు గద్వాలలోనే కేటాయిస్తామని ఆరు నెలలు న్యాయవాదులను కాళ్లు అరిగేలా తిప్పి చివరకు అనంతపురం గుట్టల్లో ఇస్తున్నట్టు లెటర్ ఇవ్వడం దారుణమని అనంతపురం గుట్టల్లో ఎటువంటి పరిస్థితుల్లో ఒప్పుకునే సమస్య లేదని గద్వాల పట్టణంలోని బిజెపి క్యాంపు లోనే న్యాయశాఖ కూడా కేటాయించేదాకా న్యాయపోరాటం ప్రజా పోరాటం చేస్తామని ఇందుకోసం ప్రజల మద్దతు కూడగట్టడానికి అవసరమైతే న్యాయం కోసం పల్లెబాట అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుంటామని ప్రభుత్వాన్ని ఒప్పించి కుట్ర దారుల కుట్రాలను భగ్నం చేస్తామని న్యాయవాదులు ప్రజాసంఘాల నాయకులు అన్నారు.

ఈ ప్రజా పోరాటానికి న్యాయపోరాటానికి గద్వాల పట్టణం గద్వాల జిల్లా ప్రజలు మద్దతు నివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు అభివృద్ధి పేరు మీద జరుగుతున్న ఈ దాడిని ఖండించాలని అభివృద్ధి అనేది కేవలము వ్యాపారం కాదని అది ప్రజలకు సంబంధించిన అంశం అని కోర్టుకు వచ్చిన అమాయకుల జీవితాల మీద కష్టాల మీద వారి శ్రమ మీద వారి ఆవేదన మీద నిర్మించే అభివృద్ధి కాదని కేవలం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం జరుగుతున్న ఈ అభివృద్ధి అనే నాటకాన్ని ప్రజలు గమనించాలని ఇప్పటికే మెడికల్ కళాశాల ప్రజలకు అందుబాటులో లేకుండా జరిగిందని ఇది కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా చేయాలని పెద్ద ఎత్తున ధన దాహంతో కొంతమంది పెద్దల ప్రోత్బలంతో కలెక్టర్ గారు పదేపదే అదే స్థలాన్ని చూయించి సిద్ధాంతులకు ఉంటాను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తున్నారని వందల ఎకరాలు ఉన్న గద్వాలలో జిల్లా కోర్టు సముదాయాలకు స్థలము లేదంటే ఎలా నమ్మాలి సాక్షాత్తు కలెక్టరే ప్రజలను మోసం చేస్తే ఎవరు కాపాడాలి కలెక్టర్ ఎవరి ప్రయోజనాల కోసం తన దగ్గర మిగతా%జూయిజూ% స్థలాన్ని ఉంచుకున్నారని ప్రతి సెంటు భవిష్యత్తులో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి రాకముందే జిల్లా కోర్టు సముదాయాన్ని గద్వాల పట్టణంలోన స్థలం కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానించి భవిష్యత్తు పోరాటానికి సిద్ధమవుతామని అవసరమైతే ముఖ్యమంత్రి గారిని కలిసి తమ ప్రతిపాదన నెరవేరే దాకా పోరాటాన్ని విరమించేదే లేదని ఏకగ్రీవంగా తీర్మానించారు భవిష్యత్తు పోరాటాన్ని త్వరలోనే ప్రకటిస్తామని వారు అన్నారు న్యాయవాదుల సమక్షంలో జరిగిన జరిగింది. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున స్పందన రావడం అందరూ ఏకగ్రీవంగా ఒకే తాటిపై కొచ్చి భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావడం అభినందనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలపక్ష కమిటీ నాయకులు ప్రకటించారు.



## శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర సమాచార కమిషన్ బృందం

సత్యమేవ జయతే - మహబూబాబాద్ మహబూబాబాద్ : గౌరవ కమిషనర్లు శ్రీ బోరెడ్డి అయోధ్య రెడ్డి, శ్రీ పివి శ్రీనివాస రావు, శ్రీమతి మోహ్సినా పర్వీన్, శ్రీ దేశాల భూపాల్, కలెక్టరేట్ ప్రాంగణంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించి మొక్క నాటారు. అనంతరం జిల్లాలోని పిఐఓస్, ఏపీఐఓస్, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 18 వేల సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి పౌర సమాచార అధికారులు సహాయ పౌర సమాచార అధికారులకు అవగాహన కల్పించి అట్టి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో సమాచార హక్కు చట్టం కమిషన్ బృందం పర్యటిస్తుందని తెలియజేశారు.

సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారులు చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలను సహృదయంతో వారి అర్జీలను స్వీకరించి నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని, అందుకు సంబంధించి వారి సిబ్బందిని కూడా చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేసే వారి పట్ల కూడా ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించాలని తెలియజేశారు.

ప్రపంచంలోనే సమాచార హక్కు చట్టం అమలులో మన తెలంగాణ ఎనిమిదవ స్థానంలో ఉందని, దీని ద్వారా ప్రజలందరికీ మనము పారదర్శకమైన పరిపాలన అందించడం వల్లనే సాధ్యపడిందని తెలియజేశారు.

చట్టంలోని కొన్ని కీలకమైన సెక్షన్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటికి సంబంధించి, గౌరవ హైకోర్టు, సుప్రీంకోర్టు వారి యొక్క తీర్పులను కూడా దృష్టిలో పెట్టుకుని సులువుగా అంశాలను పరిగణలోకి తీసుకొని, ఆర్జీలను పరిష్కరించవచ్చని తెలియజేశారు.

సమాచార హక్కు చట్టం క్లిష్టమైనది కాదని దానిమీద ప్రతినిత్యం శ్రద్ధ వహిస్తూ కొన్ని సెక్షన్ల పట్ల అవగాహన కలిగి ఉంటే దరఖాస్తులన్నీ త్వరగా పరిష్కరించగలమని పేర్కొన్నారు.

దరఖాస్తు దారులు చేసుకున్న సమాధానాలను నిర్ణీత గడువులోపు ఇవ్వకపోతే ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు జరిమానా విధించడం జరుగుతుందని అందువలన అధికారులు జాగ్రత్తగా వహించి నిర్ణీత కాల వ్యవధిలో ఆర్జీలను పరిష్కరించాలని సూచనలు చేశారు. అధికారులు, సమాచార కమిషనర్లు ప్రజలకు జవాబుదారీగా ఉంటారని అందువలన విధుల పట్ల అలసత్వం వహించరాదని, గౌరవ కమిషన్ కమిషనర్లు నిర్దేశించారు.

జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిష్కారంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సూచించారు,

అనంతరం సమాచార కమిషన్ ముందుకు వచ్చిన జిల్లాకు సంబంధించి (12) శాఖలు, (115) అప్పీలు నలుగురు కమిషనర్లు ప్రత్యేకంగా అప్పిల్లను పరిష్కరించారు.

అధికారులు అప్పిల్లకు సంబంధించిన దస్త్రాలను రాష్ట్ర సమాచార కమిషన్ ముందు సమర్పించి వారి వాదనలను వినిపించారు. తద్వారా అప్పీల్లన్నీ పరిష్కరించారు.



## రైతుల కోసం పోరాడితే అరెస్టులా?

### -భూక్య జంపన్న



సత్యమేవ జయతే – ములుగు ములుగు : రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అరిచినా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉందని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న మండిపడ్డారు.

యూరియా కోసం నిరసన చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. “రైతుల పక్షాన నిలిచిన వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం” అని జంపన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంపన్న మీడియాతో మాట్లాడుతూ

కాంగ్రెస్ %–% బీజేపీ పరస్పర ఆరోపణలు, రైతులకే నష్టం

నెల రోజులుగా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. “కేంద్రం మేము ఇచ్చామని అంటుంది, రాష్ట్రం ఇవ్వలేదని అంటోంది. రాజకీయ ఆరోపణల మధ్య రైతుల తండ్లట జరుగుతోంది. రైతులను ఇలా ఆగం చేయడం సిగ్గుచేటు” అని జంపన్న విరుచుకుపడ్డారు.అవసరమైన యూరియా వెంటనే ఇవ్వాలి

రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొండపూర్ మండల కేంద్రంలో భారీ వర్షాల కురిసినందుకు పత్తి వరి మొక్కజొన్న పెసర మినుము లాంటి పంటలకు నష్టపరిహారం కట్టించాలి




సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : దళిత సంఘాల డిమాండ్ పయనించే సూర్యుడు న్యూస్ 31 ఆగస్టు 2025 కొండాపూర్ మండలం రిపోర్టర్ ఎస్ రాజు పంట నష్టపోయిన రైతులకు కొండాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం నష్టపరిహారం కట్టించాలి. కొండాపూర్ మండలంలో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు కురిసినందుకు పంట నష్టపరిహారం రైతుకు ప్రభుత్వం స్పందించి రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పియవలసిందిగా ఇందులో సంగారెడ్డి జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగయ్య బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు సంగారెడ్డి నడిమింటి దావీదు జిల్లా నాయకులు జి రమేష్ టి మాజీ సర్పంచ్ నర్సింలు మాజీ సర్పంచ్ ప్రకాష్ దళిత నాయకులు బిజెపి రమేష్ జార్జి మాజీ బీఎస్పీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### రాయల్ ఎన్ఫీల్డ్ వాహన దొంగను పట్టుకున్న పోలీసులు..




సత్యమేవ జయతే – జనగామ జనగామ : ఈ నెల 29న ఉదయం సుమారు 5:00గంటలకు దేవరుప్పుల మండలం,ధరావత్ తండా వాసి వాంకుడోత్ దేవా నాయక్ కు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా 24 గంటల లోపు ఆ కేసును పాలకుర్తి సీఐ జానకి రామ్ పర్యవేక్షణలో దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ పిఎస్ సిబ్బందితో చాకచక్యంగా ఆ కేసును చేదించారు.శాలిగౌరారం మండలం,మనిమద్దే గ్రామానికి చెందిన శివరాత్రి పవన్ అనే వ్యక్తి దొంగిలించి ఆ వివాహనాన్ని అమ్మడానికి వెళ్ళుచుండగా సింగరాజుపల్లి టోల్గేట్ వద్ద పట్టుకొని అరెస్టు చేశారు.ఈ కేసులో ప్రతిభను చూపిన పాలకుర్తి సీఐ జానకి రామ్,దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్,సిబ్బంది అశోక్,యాకూబ్,యాకేష్,ఏవో సల్మాన్ పాషాను డిసిపి రాజ మహేంద్ర నాయక్,ఎసిపి అంబటి నరసయ్య అభినందించినారు.

## కాళేశ్వరం విషయంలో హైకోర్టును ఆశ్రయించిన హరీష్ రావు



హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదకను సస్పెండ్ చేయాలని కోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ వేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టొద్దని హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో హౌస్‌మోషన్ పిటిషన్ వేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదకను కొట్టివేయాలని గతంలో కెసిఆర్, హరీష్‌రావు పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్ల ఆధారంగా గతంలో నోటీసులు జారీ చేసి వాయిదా వేసిన విషయం విధితమే. అక్టోబర్ 7న కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు తదుపరి విచారణ చేపట్టనుంది.

## ఎన్నికలకు సిద్ధం - సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

నిర్ణయాలు సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది.

అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుంది...




## గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్.

### - బయ్యారం సీఐ రవి కుమార్

సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్, డిఎస్పి తిరుపతి రావు అదేశానుసారంగా బయ్యారం మండలం కేంద్రం జగ్గుతండా ఎక్స్ రోడ్ వద్ద బయ్యారం ఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రవి కుమార్ తెలిపారు.

నిందితుల వివరాలు విలేకరులకు తెలియజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు ఇర్సులాపురం గ్రామానికి చెందిన గుడ్ల సాయి, బయ్యారం గ్రామానికి చెందిన మక్కాల నవీన్, గార్ల మండలం, గుంపెల్లగూడెం కి చెందిన రెబెల్ల సాయి ప్రకాష్, వరంగల్ జిల్లా పొన్నేకల్ గ్రామానికి చెందిన జన్ను దిలీప్ తో పాటు ఒక బాల నేరస్తుడిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ తిరుపతి తెలిపారు. నిందితుల దగ్గర నుండి 300 గ్రాముల గంజాయి, 3 ద్విచక్ర వాహనాలు, 3 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సీఐ రవి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ ఎస్డి.మైబూబి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్.. ఎలక్షన్స్ ఎప్పుడంటే..!!

### - హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

సత్యమేవ జయతే – హైదరబాద్ హైదరాబాద్ : సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌కు తాజాగా అధికారికంగా లేఖ రాసింది. ఈ లేఖతో స్థానిక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన లేఖ ఆధారంగా.. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఓటర్ల జాబితా ప్రచురణ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని సూచించింది.

– ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం

తెలంగాణలో గ్రామ పంచాయతీలకు దాదాపు ఐదేళ్లుగా ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ పాలక మండళ్ల కాలపరిమితి ముగియడంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అయితే స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టు అనేకసార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గతంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం కోర్టుకు తెలిపినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రక్రియ ఆలస్యమైంది. తాజా హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు ప్రారంభించింది.

– ఓటర్ల జాబితాపై దృష్టి




ఎన్నికల సంఘం ప్రధానంగా ఓటర్ల జాబితాపై దృష్టి సారించింది. ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే వాటిని సవరించి, తుది జాబితాను త్వరగా ప్రచురించాలని ఆదేశించింది. గ్రామాలు, మండలాల వారీగా ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని అధికారులకు సూచించింది. ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి ఇది చాలా ముఖ్యమని పేర్కొంది.

– రాజకీయ పార్టీల స్పందన

ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా విడుదలయ్యే అవకాశం ఉండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడే సన్నాహాలు ప్రారంభించాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచారం వ్యూహాలపై దృష్టి సారిస్తున్నాయి. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇది ఒక మంచి అవకాశం అని పార్టీలు భావిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల బలాబలాలను, ప్రజల్లో ఉన్న ఆదరణను తెలియజేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమ గ్రామాలకు అవసరమైన సర్పంచ్‌లను ఎన్నుకోనున్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడగానే రాజకీయ సందడి మరింతగా పెరుగుతుంది. ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజాస్వామ్య ప్రక్రియకు బలం చేకూర్చనున్నాయి.

## ప్రజల సమస్యలపై పోరాడుదాం.

### - కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించాలి...

### - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)

### - రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పిలుపు.

సత్యమేవ జయతే – కరీంనగర్‌కరీంనగర్ : ప్రజా సమస్యలపై రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ స్థానిక రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలోఉత్తర తెలంగాణ ముఖ్య కార్యకర్తల సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు కుతాడి శివరాజ్ అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఏం చేసింది లేదని అయినా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు అవుతున్నా కూడా ఏ ఒక్క నిరుపేద ప్రజలకు న్యాయం జరగలేదని ఆరోపించారు.

వెంటనే కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు రాజ్యాంగ పలాలు అందించాలని డిమాండ్ చేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని పార్టీని ప్రజల్లో వద్దకు తీసుకెళ్లి వారి సమస్యలపై పోరాటం చేయాలని ఉత్తర తెలంగాణ




ముఖ్య కార్యకర్తల సదస్సులో కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

– ఈ సమాజంలో

రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా. బహుజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నం లక్ష్మణ్. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్. తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గందే కోమురయ్య ముదిరాజ్. తడికోప్పుల వినోద్ కుమార్.ముత్యం అశోక్ రెడ్డి. అత్ర మణిష. జాడి చంద్రకళ. దుర్గ మ్యాదరి శ్రీనివాస్.

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



న్యూఢిల్లీ: ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్ 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తం గ్రహణ దశలు కలిపితే 5.27 గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 నిమిషాలు ఉంటుంది.

## సిటీలో వరద ముంపు ప్రాంతాల సమస్యకు చెక్ : కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్: ప్రయారిటీగా ప్రాంతాల్లో ముంపు సమస్యకు చెక్ పెడుతున్నామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. ముంపు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా, జిహెచ్ఎంసి సమన్వయంతో..సిటీలో వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారిస్తున్నామని, 10 అడుగుల నాలాల్లో సగానికి పైగా మట్టి ఉందని తెలియజేశారు. నాలాల పూడిక తీస్తే ముంపు సమస్య తగ్గుతుందని, ఒఆర్ఆర్ వరకు 350 ఓటర్ లాగిన్ పాయింట్స్ పనులన్నీ పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

## కనీసం 30 రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి: ఏలేటి



హైదరాబాద్: తూతూమంత్రంగా అసెంబ్లీని మూడు, నాలుగు రోజులు పెట్టాలని చూస్తున్నారని. ప్రజా సమస్యలపై చర్చించేం దుకు కనీసం 30 రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. తాము అడగబోయే సమస్యలకు సమాధానం చెప్పలేక త్వరగా సమావేశాలకు మంగళం పాడాలని చూస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల బకాయిలు, ఫీజు రియింబర్స్‌మెంట్, యూరియా కొరతపై సభలో చర్చ జరగాలన్నారు. శనివారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి రైతులపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కుండపోత వర్షాల కారణంగా అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. భారీగా పంట నష్టం వాటిల్లి విపరీతంగా నష్టపోయారని కామెంట్ చేశారు. రాష్ట్రంలో సుమారు 2.20లక్షల ఎకరాల ల్లో వివిధ రకాల పంటలు నాశనం అయ్యాయని, బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో అతలాకుతలమైన జిలాల్లో మంత్రులు పర్యటించకపోవడం దారుణమని అన్నారు. ఒకవేళ దేశానికి అన్నం పెట్టే అన్నదాత మీద నిజంగానే శ్రద్ధ ఉంటే ప్రభుత్వం ఒక్క ప్రకటనైనా ఎందుకు విడుదల చేయలేదన్నారు. మూసీ నది పక్షాళన, స్పోర్ట్ పాలసీ, అందాల పోటీలపై ప్రభుత్వానికి ఉన్న రైతుల మీద లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రైతాంగం ఒక భయానక స్థితిలో కొట్టుమిట్టాడుతోందని, ప్రభుత్వం వెంటనే రైతులకు హామీ ఇచ్చే ప్రకటన చేయాలని ఆదిలాబాద్ ఎంఎల్ఎ పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో పంటలన్నీ పూర్తిగా నీట మునిగాయని ప్రభుత్వం నుండి ఇప్పటివరకు భరోసా ఇచ్చే విధంగా ఒక్క మాట లేదన్నారు. పంటల భీమా, ఫసల్ భీమా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలు ప్రభుత్వం ఇక్కడ అమలు చేయడం లేదని ధ్వజ మెత్తారు. బడ్జెట్లో మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించి, ఒక్క రూపాయి కూడా రైతుల పంట నష్టానికి ఈ ప్రభుత్వం ఖర్చు చేయలేదని తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. వెనువెంటనే పత్తికి ఎకరాకు 50 వేలు, కంది 50 వేలు, సోయాకు 40 వేలు పంట నష్టం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రష్యాకు ఉక్రెయిన్ షాక్.. చౌకరకం డ్రోన్లతో వంతెనల పేల్చివేత

కీవ్ : ఓవైపు శాంతిచర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రష్యాకు ఉక్రెయిన్ షాక్ ఇచ్చింది. రష్యా గనులు, ఆయుధ నిల్వలను లక్షంగా చేసుకొని దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో సరిహద్దు ప్రాంతంలో రష్యావైపు ఉన్న రెండు వంతెనలను చౌకరకం డ్రోన్లతో ఉక్రెయిన్ ధ్వంసం చేయడం గమనార్హం. ఉక్రెయిన్ లోని ఖార్కివ్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఈ బ్రిడ్జీలను రష్యా తన బలగాలకు వస్తువులు సరఫరా చేసేందుకు వినియోగిస్తున్నట్టు ఉక్రెయిన్ సైన్యం వెల్లడించింది. రష్యా నిర్మించిన ఈ వంతెనలకు వ్యూహాత్మక ప్రాముఖ్యం ఉంది. ఒకవేళ ఉక్రెయిన్ దళాలు అకస్మాత్తుగా ముందుకు వస్తే వారిని నిరోధించడానికి వీటిని పేల్చేయాలని ప్రణాళికలు కూడా రచించింది. యుద్ధం సమయంలో శత్రువులను నిరోధించడానికి ఇలా సొంత మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం ఓ వ్యూహం. యుద్ధం ఆరంభంలో కూడా ఉక్రెయిన్ ఇలాంటి వ్యూహాలనే అమలు చేసింది.

# సభ రెండు రోజులేనా?

అసెంబ్లీలో చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలానే ఉన్నాయని, ప్రభుత్వం మాత్రం సమావేశాలు రెండు రోజులు నిర్వహించి పారిపోవాలని చూస్తున్నదని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫోర్త్‌సిటీ పేరుపై జరుగుతున్న అక్రమాలు, సీఎం కుటుంబ సభ్యుల పాత్ర, ధాన్యం కుంభకోణం, యూరియా, ఉద్యోగుల పీఆర్సీ, టీఏలు, సరెండర్ లీవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డీఏల అంశాన్ని అసెంబ్లీలో చర్చించాల్సి ఉన్నదని, అందుకు రెండు రోజులు ఎక్కడ సరిపోతాయని ప్రశ్నించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయం, హైడ్రా కూల్చివేతలు, ప్రభుత్వ దవాఖానల్లో కనీస సౌకర్యాలు లేని విషయాలపై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్టు తెలిపారు. %ప్రభుత్వం మాత్రం సభను రెండు రోజులే నిర్వహించి పారిపోవాలని చూస్తున్నదని విమర్శించారు. వరదలు, యూరియా కంటే ప్రభుత్వానికి ఇంకేం ప్రాధాన్యం ఉంటుందని ప్రశ్నించారు. కాళేశ్వరంపై నాలుగు రోజులైనా చర్చించేందుకు తాము సిద్ధమేనని, కానీ ముందు ప్రజల కష్టాల గురించి చర్చిద్దామని కోరామని తెలిపారు. అసెంబ్లీలో జరిగే చర్చ గురించి రాత్రి 9 తర్వాత చెప్తామని సమాధానం ఇచ్చారని, చర్చ గురించి సమాచారం ఇవ్వకపోతే ప్రతిపక్షాలు ఎలా సన్నద్ధమవుతాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్షాల గొం తు నొక్కడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, రాహుల్ దీనిపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

'కాళేశ్వరంపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయమెందుకు? వాస్తవాలు ప్రజలకు చెప్తామంటే వణుకెందుకు?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బృహత్తర ప్రాజెక్టు నిర్మాణానికి సాధించిన అనుమతులు, ఈ పథకం వల్ల రైతులకు కలిగిన ప్రయోజనాలు, భవిష్యత్తులో ఒనగూరే మేలు, సాగులోకి వచ్చిన ఆయకట్టు, స్థిరీకరించిన ఆయకట్టు, ఖర్చు చేసిన నిధులు తదితర అంశాలను వివరిస్తామంటే సర్కారుకు, శాసనసభా వ్యవహారాల మంత్రికి వచ్చిన ఇబ్బందేంటని నిలదీశారు. శనివారం బీఏసీ సమావేశం తర్వాత బయటకు వస్తూ అసెంబ్లీ లాబీలో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు బీఆర్‌ఎస్ సిద్ధంగా ఉన్నదని చెప్పారు. కానీ వినేందుకు కాంగ్రెస్ సర్కారుకు, శ్రీధర్‌బాబు కు ఇష్టంలేదని ఆక్షేపించారు. నిజాలు తేల్చాల్సింది కమిషన్లు, ప్రభుత్వాలు కాదని, కోర్టులేనని స్పష్టం చేశారు.



కాంగ్రెస్, బీజేపీవి దొంగ నాటకాలు

యూరియా లేక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్, బీజేపీ దొంగ నాటకాలు ఆడుతున్నాయని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో లేని యూరియా సమస్య ఇప్పుడెలా వచ్చిందని ప్రశ్నించారు. వరదలతో చాలా గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని, రోడ్లు కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. వరదల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యూరి యా కొరతకు బీజేపీ, కాంగ్రెస్సే కారణమని, ఎరువులపై అసెంబ్లీలో చర్చించాలని బీఆర్‌ఎస్ కోరిందని పేర్కొన్నారు.

'యూరియా అడిగిన రైతు చెంపచెల్లుమనిపించడం, దాడులకు దిగడమేనా ప్రజాపాలనా? ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా రేవంత్‌రెడ్డీ?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. యూరియా కొరతపై మొదటి నుంచి వక్రభాష్యాలు చెప్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని శనివారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సీఎంకు తెలిసిన విద్యలు రెండేనని అవి మూటలు మోయడం, మాటలు మార్చడమని నిప్పులు చెరిగారు. 'మొదట యూరియా కొరతే లేదన్నారు. రైతుల క్యూలైన్ల చిత్రాలను ఏఐతో సృష్టించిన ఫేక్ ఫొటోలని ఎకసెక్కాలాడారు. లైన్లే లేవని, కొరత కృత్రిమ సృష్టి అని బుకాయించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలే క్యూలో ఉంటున్నారని అబద్ధాలు చెప్పారు. చివరకు యూరియా కొరతను అంగీకరించారు' అని చెప్పారు. ఇప్పుడు తప్పు తమది కాదని కేంద్రానిదని నెపం నెడుతున్నారని దుయ్యబట్టారు. ఎరువుల కోసం క్యూలో ఉన్న రైతుపై చెయ్యిచేసుకున్న పోలీస్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా సరఫరాలో విఫలమైన ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మెహుల్ ఛోక్సీకి బెల్జియం కోర్టులో మళ్లీ చుక్కెదురు!



%బ్రసెల్స్ : పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయలను రుణాల ద్వారా తీసుకుని ఎగ్గొట్టి బెల్జియంలో తలదాచుకున్న వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని అక్కడి పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. గతంలో తన అరెస్టుని బెల్జియం కోర్టులో సవాల్ చేయగా, న్యాయస్థానం తిరస్కరించింది. తాజాగా మరోసారి కోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానంలో అతడికి మళ్లీ ఎదురుదెబ్బ తగిలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నెల 22న అతను కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లో అతడు తన నివాసంలో ఉంటూ అధికారుల నిఘాలో ఉండడానికి అనుమతించాలని అభ్యర్థించగా, ఆగస్టు 26న విచారణ చేపట్టిన ధర్మాసనం ఛోక్సీ బెయిల్‌ను తిరస్కరించిందని సంబంధిత అధికారి పేర్కొన్నారు. అతడికి బెయిల్ మంజూరు చేస్తే సులభంగా ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందని భారత్ బెల్జియం కోర్టులో పేర్కొన్నట్టు కూడా తెలిపారు. చోక్సీని తనకు అప్పగించాలంటూ భారత దర్యాప్తు సంస్థ సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేసిన అభ్యర్థనతో ఛోక్సీను ఏప్రిల్ 11న అంటిగ్వా పోలీసులు అరెస్టు చేశారు. దాంతో నాలుగు నెలలకు పైగా అక్కడి జైలు లోనే ఉన్నారు. ఛోక్సీ, అతని కంపెనీలకు సంబంధించిన అదనపు సమాచారాన్ని, ఆధారాలను అందించడానికి సీబీఐ బృందం కిందటి నెలలో ఆంటిగ్వాకు వెళ్లింది. దీని వల్ల నేరస్థుడిని స్వదేశానికి అప్పగించే చర్యల్లో భాగంగా బెల్జియన్ ప్రాసిక్యూటర్లకు అండగా ఓ యూరోపియన్ లా సంస్థను నియమించుకోవడానికి వెళ్లినట్టు తెలిసింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ. 13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబ్రార్బుడాకు వెళ్లగా, నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకున్నాడని , గతనెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశస్థురాలైన తన సతీమణి ప్రీతి ఛోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందాడు. అందుకు అతడు తప్పుడు పత్రాలు సమర్పించినట్టు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా అతడికి భారత్‌లో, అంటిగ్వాలో పౌరసత్వాలు ఉన్న బిషయాన్ని దాచి పెట్టాడు. ఈ కారణాల తోనే అక్కడి అధికారులు ఛోక్సీని అరెస్టు చేశారు. మరోవైపు అతడిని భారత్‌కు రప్పించేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# 50 ఆయుధాలకే పాక్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చింది: ఐఎఎఫ్ అధికారి

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి గట్టి బదులిస్తూ భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి సంబంధించిన సరికొత్త వివరాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ వెల్లడించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సదస్సులో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత బలగాలు అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్ లోని లక్షాలను ఛేదించాయి. దాంతో దాయాది కాళ్లబేరానికి వచ్చింది. అందుకోసం వైమానికదళం (ఐఎఎఫ్) 50 కంటే తక్కువ ఆయుధాలనే ప్రయోగించిందని ఆయన వెల్లడించారు. 'యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే. ముగించడం అంత సులువైన పనికాదు. దానిని దృష్టిలో పెట్టుకొని మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మోహరింపులు చేపట్టాం " అని ఆయన వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంట నాలుగు రోజుల పాటు కచ్చితమైన లక్షాలతో చేసిన మిసైల్ దాడులతో మే 10న పాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చిందని పేర్కొన్నారు. ఆపరేషన్‌లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యాలతోపాటు మరికొన్ని కొత్త విజువల్స్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. ఏప్రిల్ 29న ఉగ్రలక్షాలను షార్ట్ లిస్ట్ చేసుకున్నామని చెప్పారు. మే 5న ఆపరేషన్ నిర్వహించాలనుకుంటున్న తేదీ, సమయం నిర్ణయమైందని చెప్పారు.





## రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్..

న్యూఢిల్లీ : రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్%ా% టికెట్ల కోసం ఇకపై రైల్వేస్టేషన్లలో క్యూలైన్లలో నిల్చోవాల్సిన అవసరం లేదు. బస్సులో మాదిరిగానే రైలులోనే ఇకపై టికెట్లను తీసుకోవచ్చు. టీటీఈలు, టికెట్ తనిఖీ బృందాలు ఈ టికెట్లను జారీ చేయనున్నాయి. రైల్వేస్టేషన్ల లోని టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ నుంచి ఉపశమనం కలిగించేందుకు రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మొబైల్ టికెటింగ్‌ను రాయ్‌పూర్ రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. టీటీఈ, టికెట్ తనిఖీ బృందానికి అరచేతిలో ఇమిడి ఉండే పరికరాన్ని అందజేశారు. వాటి సాయంతో ప్రయాణికులు ఎంతమంది , ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్న వివరాలను నమోదు చేస్తున్నారు. అనంతరం వారికి అందజేసిన ప్రింటర్ల ద్వారా టికెట్లు జారీ చేస్తున్నారు. ఈ విధానాన్ని త్వరలోనే దేశ వ్యాప్తంగా అన్ని మేజర్ స్టేషన్లలో ప్రవేశ పెట్టేందుకు రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సత్యమేవ జయతే



ఎడిటోరియల్

# సురవరం సేవలు చిరస్మరణీయం

'భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దది. దేశానికి, దేశ ప్రజలకు అంబేద్కర్ ఇచ్చిన విలువైన బహుమతి ఇది. మతం, కులం, భాషలతో సంబంధం లేకుండా, ప్రజలందరికీ లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, సమానత్వాలను ప్రసాదించింది. ఒక సవరణ ద్వారా సోషలిజం అనే భావాన్ని చేర్చి రాజ్యాంగానికి పరిపూర్తిని అందించారు. మన రాజ్యాంగం భావస్వేచ్ఛ, జీవించే హక్కులతోపాటు అంటరానితనాన్ని రద్దు చేసింది. ఆ విధంగా మనిషికి ఒక సంపూర్ణ స్వేచ్ఛను రాజ్యాంగం అందించింది' అంటూ 2017, ఫిబ్రవరిలో భారత భారత కమ్యూనిస్టు పార్టీ ఒకనాటి సుప్రీం సురవరం సుధాకర్ రెడ్డి రాజ్యాంగం ఔన్నత్యాన్ని కొనియాడారు. అంటే దాదాపు 8 సంవత్సరాల క్రితమే ఆయన రాజ్యాంగం రక్షణ గురించిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అదే వ్యాసాన్ని ముగిస్తూ 'సంఘ్ పరివార్ శక్తులు భారత రాజ్యాంగాన్ని లక్ష్యంగా చేసుకొని పని చేస్తున్నాయి. దాని స్థానంలో మనుధర్మాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. అయితే. భారత రాజ్యాంగాన్ని ప్రజలు సృష్టించుకున్నారు. ప్రజలే దానిని పరిరక్షించుకోవాలి. దానికి కమ్యూనిస్టులుగా మనం సర్వశక్తులు ఒడ్డి పోరాడాలి" అంటూ కర్తవ్య బోధ చేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి 82 సంవత్సరాలు సంపూర్ణంగా జీవించి, గత వారం రోజుల క్రితం భౌతికంగా మన నుంచి దూరమయ్యారు. ఆయన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన సురవరం తన భౌతిక కాయాన్ని అగ్నికో, భూమికో వృథాగా అర్పించకుండా, పరిశోధనల నిమిత్తం వైద్యశాలకు అప్పగించి, అందులో కూడా ఒక ప్రయోజనాన్ని మనందరికీ చూపించారు.సురవరం సుధాకర్ రెడ్డి ఒక అరుదైన కమ్యూనిస్టు నేత. ఒక సాధారణ విద్యార్థి కార్యకర్తనుంచి పార్టీ అత్యున్నత పదవి ప్రధాన కార్యదర్శి దాకా అన్ని పదవులను సమర్ధవంతంగా నిర్వహించిన ఘనత దక్కించుకున్నవారు. ఇది కొందరికి మాత్రమే సాధ్యం. అటువంటి ఒక అరుదైన వ్యక్తి సురవరం. విద్యార్థి, యువజన, రైతు, కార్మిక నాయకుడుగా, పౌరహక్కుల కార్యకర్తగా ఎన్నోబాధ్యతలను మోసినవాడు. అంచెలంచెలుగా ఒక మెట్టు పైనుంచి మరొక మెట్టుకు సమర్థవంతంగా పయనించినవాడు. లోక్‌సభకు 1998, 2004 సంవత్సరాల్లో రెండు సార్లు ఎన్నికై అక్కడ కూడా తన ముద్రను బలంగా వేసినవాడు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ ప్రాంతంలోని కొండ్రావుపల్లిలో 1942, మార్చి 25వ తేదీన జన్మించిన సురవరం బాల్యం నుంచే ఉద్యమ భావాలను అందిపుచ్చుకున్నారు.అతని తండ్రి వెంకట్రామిరెడ్డి నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు.ఆ వారసత్వాన్ని ఆయన తన నరనరాన జీర్ణించుకున్నారు. హైస్కూల్‌లో ఆయన ఆరంభించిన ఉద్యమ ప్రస్థానం చివరి శ్వాస వరకు కొనసాగింది. ఇది కూడా సురవరం ఉద్యమ జీవితానికి లభించిన అరుదైన గౌరవం. 1942లో జన్మించిన సురవరం తెలంగాణలోని అన్ని రకాల ప్రజాఉద్యమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వామి అయ్యారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో పసివాడుగా ఉన్నప్పటికీ ఆ ఛాయలు ఆయన మనసులో ముద్ర వేసుకున్నాయి. దానికి నాటి ఆయన చదువు. ఉస్మానియాలో న్యాయశాస్త్ర విద్యను చదవడం యాదృచ్ఛికం కాదు. రాజకీయ జీవితాన్ని తన ఆశయంగా ఎంచుకున్న వాళ్లందరూ న్యాయశాస్త్ర విద్యను ఎంచుకోవడం ఆనాడు ఒక అనుభవం.ఆ తర్వాత ఆయన తన భవిష్యత్ ప్రయాణాన్ని నిర్ణయించుకొని వెనుకడుగు వేయకుండా, పెడదారిలోకి వెళ్లకుండా ఒక ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా బతికారు. అదే సమయంలో ఆయన రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాల్లో ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను చాలా శక్తివంతంగా వెల్లడించారు. ముఖ్యంగా రాజకీయ పార్టీల స్వభావాన్ని నిర్మొహమాటంగా బయటపెట్టారు. ఒకవైపు భారతీయ జనతా పార్టీ సైద్ధాంతిక తిరోగమన విధానాలను ఎండగడుతూనే, రెండో వైపు కాంగ్రెస్ చేసిన, చేస్తున్న తప్పులను కూడా అదే స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ విధానాలు ఏ విధంగా భారతీయ జనతా పార్టీ బలం పెంచుకోవడానికి ఉపయోగపడుతాయని ముందు హెచ్చరించిన రాజనీతిజ్ఞుడు. 2013లో ఢిల్లీలో జరిగిన ఎన్నికల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పరిస్థితికి అద్దం పట్టాయి.'కాంగ్రెస్‌లో ఒక చిన్న గ్రూపు ప్రభుత్వ విధానాలను, కాంగ్రెస్ పార్టీని శాసిస్తున్నది. కాంగ్రెస్ నాయకత్వం ప్రజలనుండి దూరం కావడం జరిగింది. ఇలాంటి పెద్ద తప్పులను గుర్తించడంలో కాంగ్రెస్ అధినాయకత్వం విఫలమవుతున్నది. ఇది నరేంద్ర మోడీ బలపడడానికి ఉపయోగపడుతున్నది' అంటూ 2013 డిసెంబర్ 22వ తేదీన సురవరం చేసిన హెచ్చరిక. అంతేకాకుండా ఆయన రాజనీతికి కూడా నిదర్శనం. ఆయన లోక్‌సభ సభ్యుడిగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తీవ్రరూపం దాల్చింది.

# రుతుపవనాల విధ్వంసం ఆపలేమా?



ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది.యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఆగస్టులో మేఘ విస్ఫోటంతోనే వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో ఉపశమనం అనేది కేవలం ప్రతిచర్యాత్మక చర్యలకే పరిమితం కాకూడదు. కేంద్రీకృత జ్ఞానం అవసరం. విధ్వంసకర వర్షపాతం ఇప్పుడుపునరావృతమయ్యే ప్రమాదం ఉంది. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ వ్యూహాల కోసం అధికంగా ఖర్చు చేయడం తప్పనిసరి.అటువంటి చర్యలను అమలు చేయలేని అత్యవసర పరిస్థితులుగా పరిగణించే వైఖరిని కొనసాగించడమంటే ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆధారాలను తిరస్కరించడమే అవుతుంది. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల నుంచి నేర్చుకున్నప్పటికీ వాటిని విస్మరించి ప్రతి విపత్తును అసాధారణమైనదిగా పరిగణించడం పరిపాటవుతోంది. కొండచరియలు విరిగి పడడానికి 51% అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. పర్యావరణ సున్నిత ప్రాంతాలపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో 2015 నుంచి 2018 మధ్యకాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. ఆ లోటు భర్తీ ఇప్పటికీ కాలేదు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు వదులవుతున్నాయి. దీంతోపాటు పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని ఎన్ని హెచ్చరికలు పర్యావరణ శాస్త్రవేత్తలు చేసినా అటవీ నిర్మూలన, రోడ్ల వెడల్పు నిర్మాణాలు చేపట్టడం జరుగుతోంది.కొండవాలు ప్రాంతాలను బలహీనం చేస్తున్నారు. దీంతో పరీవాహక సామర్థం కుదించుకుపోయి ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నా ముందస్తు హెచ్చరికలు, పల్లపు ప్రాంతాలను ఖాళీ చేయించడం వంటి వ్యవస్థలు ఇంకా సరిగ్గా అభివృద్ధి చెందలేదు. ఈ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సరిగ్గా అందడం లేదు. నష్టం సంభవించినప్పుడు రిలీఫ్ ఏజెన్సీలు స్పందిస్తుంటాయి. కానీ ఒక క్రమపద్ధతిలో చర్యలు చేపట్టడం కానీ, ముందుగా అవసరమైన సరఫరాలు సిద్ధం చేయడం కానీ, సామాజక పరంగా సన్నాహాలు కానీ లోపభూయిష్టంగా ఉంటున్నాయి. వాతావరణాన్ని తట్టుకునే మౌలిక సదుపాయాల గురించి ఆలోచించకుండా రాష్ట్రాలు, కేంద్రం అత్యవసరంగా రోడ్డు నిర్మాణాలను, నగరాల విస్తీకరణాన్ని చేపడుతున్నాయి. ఇతర అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. మళ్లీ ఆ లోటు భర్తీగా కొత్తగా అడవుల పెంపకాన్ని చేపట్టడం లేదు. పునరావాస చర్యలు కొద్దిగా ఉంటున్నాయి. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. సుస్థిర సౌకర్యాలు సమకూర్చనిదే పునరావాస చర్యలు ఎంత చేపట్టినా, బడ్జెట్ నిధులు ఎంత ఖర్చు చేసినా ఈ సమస్యల పరిష్కారం కాదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని నివారించగలగాలి. ముందస్తు హెచ్చరికలు తక్షణం ప్రజలకు అందేలా చూడాలి. వచ్చే రుతుపవనాలు కూడా ఇలాంటి విధ్వంసాలనే కలిగించవచ్చు. పునరావాస చర్యలు కల్పించామని సంతృప్తి పడరాదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో దౌర్బల్యాలను తగ్గించుకోవడం మన బాధ్యత. అసాధారణ వైపరీత్యాల వల్ల గత 31 సంవత్సరాలుగా మొత్తం 3.8 ట్రిలియన్ డాలర్ల వరకు నష్టాలు ఏర్పడినట్టు తేలింది. సరాసరిన ఏటా 123 బిలియన్ డాలర్ల వరకు నష్టాలు సంభవించాయని స్పష్టమవుతోంది. ప్రకృతి వైపరీత్యాలతో ప్రాణనష్టం, ఆస్తుల నష్టం జరిగినప్పుడు బాధపడడం తప్ప తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఏ విధంగా అమలు చేయాలని ప్రభుత్వాలు ఆలోచించడం లేదు.


# నీతిమంతమైన రాజకీయాలకోసం నికార్సయిన బిల్లు

%మన దేశంలో రాజకీయ నాయకులు ఎప్పుడూ నీతిగా, జవాబుదారీగా ఉండాలని మనమంతా కోరుకుంటాం కదా? కానీ, కొన్ని సందర్భాల్లో చట్టంలోని లోటుపాట్లు ఈ నీతిని అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025, పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లు ఒక సరళమైన, శక్తివంతమైన ఆలోచనను ముందుకు తెస్తోంది. – ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రుల వంటి ఎన్నికైన నాయకులపై తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు ఉంటే, వారు అరెస్టు అయినప్పుడు వారి పదవుల నుండి తప్పుకోవాలి. ఈ బిల్లు మన రాజకీయాల్లో సమగ్రతను, జవాబుదారీతనాన్ని పెంచడమేకాక, యోగ్యత ఆధారంగా నాయకులను ముందుకు తీసుకొచ్చే ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది. ఈ చట్టం ఎందుకు అవసరమో, ఇది మన రాజకీయ వ్యవస్థను ఎలా మెరుగుపరుస్తుందో కాస్త చూద్దాం.ఈ బిల్లు ఏం చెబుతోంది? ఈ బిల్లు స్పష్టమైన యమాన్ని ప్రతిపాదిస్తోంది. ఒక మంత్రి లేదా ఎన్నికైన నాయకుడు 30 రోజుల పాటు అరెస్టులో లేదా డిటెన్షన్లో ఉంటే, 31వ రోజున బెయిల్ మంజూరు కాకపోతే వారు తమ పదవిని వదిలేయాలి. ఇప్పటివరకూ మన చట్టాల్లో ఇలాంటి స్పష్టత లేదు. జైలులో ఉన్నా కూడా కొందరు నాయకులు ఫైళ్లపై సంతకాలు చేస్తూ, ఆదేశాలు జారీ చేస్తూ పదవుల్లో కొనసాగారు. ఇది సరికాదని, నీతి ప్రమాణాలను పాటించే నాయకత్వం అవసరమని ఈ బిల్లు చెబుతోంది. అయితే, ఈ బిల్లు ఒక ముఖ్యమైన విషయాన్ని కూడా స్పష్టం చేస్తోంది–. అరెస్టు అయిన నాయకుడు తన శాసనసభ లేదా పార్లమెంటు సభ్యత్వాన్ని కొనసాగించవచ్చు. కానీ వారి కార్యనిర్వాహక అధికారాలు తొలగించబడతాయి. అంటే, వారు తమ నియోజకవర్గ ప్రజలను ప్రతినిధీకరించడం కొనసాగించవచ్చు.కానీ ప్రభుత్వ నిర్ణయాల్లో పాలు పంచుకోలేరు. ఇది ఉప ఎన్నికల అవసరాన్ని తగ్గిస్తుంది, అదే సమయంలో నాయకుడి జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది. ఈ బిల్లు ఎందుకు అవసరం? దేశంలో గతంలో, ఇటీవల కొన్ని రాజకీయ సంఘటనలు ఈ చట్టం అవసరాన్ని స్పష్టంగా చూపించాయి. ఉదాహరణకు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు లిక్కర్ పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి మనందరికీ తెలిసిందే. కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రిగా కొనసాగారు. కానీ సుప్రీం కోర్టు బెయిల్ షరతులు వారు కార్యాలయంలో పనిచేయడం లేదా ఫైళ్లపై సంతకం చేయడం అసాధ్యం చేశాయి. ఇది ఒక ముఖ్యమంత్రి జైలు నుండి పరిపాలన చేయడం సాధ్యమా అనే చర్చను లేవనెత్తింది.మరో వైపు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్




మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు కాకముందే రాజీనామా చేసి, చంపై సోరెన్‌ను తన వారసుడిగా నియమించారు. ఈ చర్య వారి పార్టీ, జార□ండ్ ముక్తి మోర్చా, సునాయాసమైన పరివర్తనను నిర్ధారించింది. ఇంకో చారిత్రక ఉదాహరణ బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్. 1997లో ఫోడర్ స్కామ్ కేసులో అరెస్టు వారెంట్ జారీ కాగానే ఆయన రాజీనామా చేసి, తన భార్య రబ్రీ దేవిని ముఖ్యమంత్రిగా నియమించారు. ఈ సంఘటన వంశపారంపర్య రాజకీయాలకు ఒక ఉదాహరణగా నిలిచింది. కానీ చట్టపరమైన స్పష్టత లేకపోవడం వల్ల ఇలాంటి ఏర్పాట్లు సాధ్యమయ్యాయి. ఈ సంఘటనలు ఒక స్పష్టమైన చట్టం అవసరాన్ని హైలైట్ చేస్తాయి.నాయకుడు చట్టపరమైన సమస్యల్లో చిక్కుకున్నప్పుడు వారి పాత్ర, పార్టీ వారసత్వం గురించి స్పష్టమైన నియమాలు ఉండాలి. ఈ బిల్లు ఆ లోటును పూరించడానికి వచ్చింది. రాజకీయాల్లో నీతి, ఆరోగ్యకరమైన పోటీ మనం ఒక సాధారణ ఉద్యోగిని ఊహించుకుందాం. ఒకవేళ ఆ ఉద్యోగి తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటే, వారు తమ ఉద్యోగాన్ని కోల్పోతారు కదా? మరి, ఎన్నికైన నాయకులకు అదే నియమం ఎందుకు వర్తించకూడదు? ఈ బిల్లు ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తోంది. ఇది రాజకీయ నాయకులను ఉన్నతమైన ప్రమాణాలకు కట్టుబడేలా చేస్తుంది. అవినీతికి ఆస్కారం లేని వాతావరణాన్ని సృష్టిస్తూ, యోగ్యత ఆధారంగా నాయకులను ముందుకు తెస్తుంది. ఇది రాజకీయాల్లో ఆరోగ్యకరమైన పోటీని పెంచుతుంది, ఎందుకంటే నీతిగల, సమర్థమైన నాయకులకు అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ ఒక సాధారణ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోయే పరిస్థితిలో, నాయకులు కూడా అదే జవాబుదారీతనాన్ని చూపించాలి అని అన్నారు.ఈ బిల్లు ఆ ఆలోచనను చట్టరూపంలో తీసుకొస్తోంది. ఇది నాయకులు జవాబుదారీతనం లేకుండా పదవుల్లో కొనసాగకుండా చూస్తుంది. రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025, మన రాజకీయ వ్యవస్థలో నీతిని, పారదర్శకతను బలోపేతం చేసే ఒక చారిత్రక అడుగు. ఇది అవినీతిని ఎదుర్కోవడమే కాక, యోగ్యత ఆధారంగా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన రాజకీయ పోటీని పెంపొందిస్తుంది. ఈ బిల్లు ద్వారా భారతదేశం మరింత పారదర్శకమైన, నీతియుతమైన రాజకీయ వ్యవస్థ వైపు పయనిస్తోంది. ఇది మన ప్రజాస్వామ్యానికి కొత్త బలాన్ని చేకూరుస్తుంది. మన నాయకులు నీతిగా ఉండాలని, మన ప్రజాస్వామ్యం సమర్థంగా నడవాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలి.

# సైనసైటిస్‌కు స్వస్తి




**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మాయిటల్, మ్యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే దార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



# వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

**శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.**

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?


పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు.



యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**



హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

# బ్రకోలి సాగులో మెళుకువలు..!



వీటి అన్నింటిలో పోషక విలువల పంటది మొదటిస్థానం. ఈ బ్రకోలి చూడటానికి కాలీ ఫ్లవర్ లాగే ఉంది, పువ్వు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. భారతదేశంలో బ్రకోలిని అధికంగా అత్యల్ప ఉష్ణోగ్రతలున్న రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, నీలగిరికొండలు, చదును ప్రాంతాల్లో పండిస్తున్నారు. ఈ బ్రకోలి పంటకు అల్ప ఉష్ణోగ్రతలు అయిన 18-25 డిగ్రీ సెం.గ్రే. వరకూ అవసరం. దక్షిణ భారతదేశంలో బ్రకోలి చాలా తక్కువగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం రైతులకు సరైన అవగాహన లేకపోవడమే. బ్రకోలి పంటను షేడేటలో బయట పొలాల్లో కూడా పండించవచ్చని శాస్త్రీయంగా నిరూ పితమైంది.

పోషక విలువలు:బ్రకోలి పువ్వులో ఫోలిక్ ఆమ్లం, విట మిన్-ఎ, విటమిన్-సి, బీటాకెరోటిన్స్, ఖనిజలవణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో క్యాన్సర్ వ్యాధిని నిరోధించే సల్ఫరోఫెన్ మెండుగా ఉండి, క్యాన్సర్ని మన దరిచేరకుండా కాపాడుతుంది. 100 గ్రా. బ్రకోలి పువ్వులో 2500 ఐ. యు. విటమిన్-ఎ, 113 మి.గ్రా. విట మిన్-సి, 3.6 గ్రా. మాంసకృత్తులు, 5.9 గ్రా. పిండిపదార్థాలు, 103 మి.గ్రా కాల్షియం, 1.1 మి.గ్రా. ఐరన్, 78 మి.గ్రా పాస్ఫరస్, 282 మి.గ్రా. పొటాషియం, 1.5 మి.గ్రా సోడియంలను కలిగి ఉంటుంది.

ఉష్ణోగ్రత, నేలలు: బ్రకోలి మూడు నెలల పంట. దీనికి 18-25 డిగ్రీల సెం.గ్రే. ఉష్ణోగ్రతలు చాలా అవసరం. 30 డిగ్రీ సెం.గ్రే. ఉష్ణోగ్రతలు ఎ దాటితే పువ్వు రాదు. కావున శీతాకాలంలో డిసెంబర్, జనవరి నెలలు ఆంధ్రప్రదేశ్కు మిక్కిలి అనుకూలం. బ్రకోలికి అన్ని రకాల నేలలు అనుకూలమే. మురుగునీరు ఇంకిపోవు వసతిగల ఎ సారవంతమైన ఎర్రనేలలు మిక్కిలి అనుకూలం.

బ్రకోలి నారుమొక్కలు ప్రధాన పొలంలో నాటడానికి ఒకనెల ముందు విత్తనాలు ప్రోట్రేస్ కొబ్బరి పొట్టు వేసి నారును తయారు చేసుకోవాలి. నెల వయస్సు ఉన్న నారుమొక్కల్ని డిసెం బర్ మొదటి వారంలో ప్రధాన పొలంలో 50 సెం.మీ. మొక్కల మధ్య 30 సెం.మీ. వరుసల మధ్య దూర ఉండేలా నాటుకుంటే మంచిది. 45-45 సెం.మీ., 80-45 సెం.మీ., కూడా పెట్టుకోవచ్చు.పొలం తయారు చేసేటపుడు ఎకరాకు 7.5 టన్నుల చివికిన పశువుల పేడను 4 కిలోల భాస్వరం, పొటా ష్ ను, 28 కిలోల నత్రజని (సగం మొత్తం) నేలలో వేసి తయారు చేయాలి.

నారుకుళ్ళు తెగుళ్ళు: నారు మొక్కల కాండపు మొదళ్ళు తయారై, కుళ్ళి, వడలిపోయి చనిపోతాయి.

దీని నివారణకు ఎత్తైన మడులపై లేదా ప్రోట్రేలలో నారును పెంచాలి. ఎక్కువ నీటితడులు ఇవ్వరాదు.

నివారణ: నారు మొలిచిన తర్వాత కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చెయ్యాలి

పంట కోత: బ్రకోలి పువ్వులోని మొగ్గలు ఆకుప చ్చగా ఉండి పూర్తిగా విచ్చుకోకముందే పంటను ఉదయం కాని, సాయంత్రం 3 గంటల తర్వాత కానీ కోసుకోవాలి. కోసిన బ్రకోలి పువ్వు బయట ఉష్ణోగ్ర తలో 2-3 రోజుల కంటే ఎక్కువ రోజులు ఉండలేవు. కావున పువ్వులన్నీ శీతలీకరణ గదిలో / ఫ్రిజ్లో 0 డిగ్రీ ల సెం.గ్రే. ఉష్ణోగ్రత వద్ద 95 శాతం తేమ ఉండేలా ఉంచితే వారం రోజుల రకు అవి తాజాగా ఉంటాయి.

# మినుము,పెసర పంటలలో సమగ్ర కలుపు యాజమాన్యం..!



రబీ పంటలుగా మినుము, పెసర విత్తుకోవటానికి అనుకూలమైన సమయం. తొలకరిలో ఏ పంటసాగు చేయకుండా నేలలు ఖాళీగా ఉన్న పరిస్థితులలో రైతులు ముందుస్తుగా రబీ మినుము, పెసర పంటలను సాగుచేసుకోవచ్చు. మినుము, పెసర పైర్లు సళ్ళ మధ్య దూరం కమ్ముకోవాడినికి సుమారుగా 35- 40రోజులు సమయం పడుతుంది ఈ దశ వరకు మినుము, పెసర పైర్లు లో కలుపు సమస్య లేకుండా యాజమాన్యం చేపట్టాలి. కలుపు నివారణ సక్రమంగా లేని దగ్గర, మినుము, పెసర పైర్లలో కలుపు లేకుండా యాజమాన్యం చేపట్టాలి. కలుపు నివారణ సక్రమంగా లేని దగ్గర మినుము, పెసర పంటలలో కలుపు తీవ్రతనుబట్టి దిగుబడులు 50-75 శాతం వరకు'గ్గిపోయే అవకాశముంది.కలుపు నివారణ: రైతులు ఈ మధ్యకాలంలో అనేక కారణాలు దృష్ట్యా పూర్తిగా కలుపు మందుల పైనే ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఏ కలుపు మందు ద్వారా కూడ వందకి శాతం కలుపు నివారించే అవకాశం లేదు. కాబట్టి కలుపు నివారణలో మంచి ఫలితాలు సాధించటానికి సమగ్ర కలుపు యాజమాన్యం పాటించాలి.వితేముందు దుక్కి బాగా తయారుచేసుకోవటం పైరు విత్తే ముందు అవసరాన్ని బట్టి 2-4 సార్లు నేలను గొర్రు, గుంటకలతో దున్ని పొలంలో ఉన్న కలుపు మొక్కలు పూర్తిగా చనిపోయేటట్టు చేయాలి. అలాగే నేలపై పొరలలో ఉండే కలుపు విత్తనాలు మొలకెత్తేలా చేస్తే మినుము, పెసర విత్తినప్పుడు పైరుతోపాటుగా కలుపు మొక్కలు మొలకెత్తవు.పంట మొక్కలు మొలిచిన కొన్ని రోజుల తరువాత ఇచ్చే నీటి తడులకో లేక వర్షాలకో కలుపు ముందుగానే మొలిచి పెరుగుతాయి కాబట్టి, కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. దుక్కి బాగా తయారు చేసుకొని పంట విత్తుకోవటం కలుపు నివారణలో మంచి ఫలితాలు ఇస్తుంది, పూర్వం రోజులలో ఎద్దుల అరకలతో దుక్కి తయారు చేసుకోవలిసి ఉండటంతో అధిక శ్రమ అధిక సమయం తీసుకునేది.కాని నేడు చిన్న కమతాల నుండి పెద్ద కమతాలకు అనువైన అనేక రకాలైన ట్రాక్టర్లు, ట్రాక్టర్లతో నడిచే రోటవేటరు, మల్చరు స్లాషార్, గొర్రులు, గుంటకాలు అందుబాటులోకి వచ్చాయి.ఇవి తక్కువ శ్రమతో, తక్కువ సమయంలో దుక్కి చేసుకోవటానికి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి కాబట్టి వీటిని ఉపయోగించుకొని రైతులు దుక్కి వీలైనంత బాగా తయారు చేసుకొని పైర్లు విత్తుకోవాలి.కలుపు నివారణలో మినుము, పెసర పైర్లలోనే కాక, ఇతర పంటలలోనూ దుక్కి బాగా తయారు చేసుకోవటం అనేది చాలా ముఖ్యమైన అంశం. మొక్కల సాంద్రత సరిపడా ఉండేలా విత్తుకోవాలి. పొలంలో సరైన మొక్కల సాంద్రత ఉన్నపుడు కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. కాబట్టి పొలంలో పంట మొక్కల సాంద్రత సరిపడా ఉండేలా ఎకరానికి మినుము 7-8 కిలోలు, పెసర 6-7కిలోలు విత్తిన మోతాదుతో, సాలుకు సాలుకు మధ్య 12 అంగుళాలు దూరం ఉండేలా, విత్తనం 2్వ-3 అంగూళాల లోతులో మంచి పదునులో విత్తుకోవాలి.

కూలీలతో కలుపు తీయటం: కూలీలు సరిపడా అందుబాటులో ఉన్నప్పుడు విత్తిన 15-20 రోజులకు మొదటిసారి, 30-35 రోజులకు రెండవసారి కలుపు తీయిచడం ద్వారా మినుము, పెసర కలుపు సమస్యను పూర్తిగా అధిగమించవచ్చు.

అంతర సేద్యం: అంతరసేద్యానికి అనువైన అరకలు, ఎద్దులు, అరకలతో సేద్యం చేసే నైపుణ్యంగల పనివారు అందుబాటులో ఉన్నపుడు విత్తిన 20 రోజులకు మొదటసారి, 30-35 రోజులకు రెండవసారి అంతరసేద్యం చేసి, ఆపైన పొలంలో మిగిలిన కలుపు మొక్కలకు కూలీలతో తీయించి. మినుము, పెసర కలుపు సమస్యను అధిగమించవచ్చు. ఈ మధ్యకాలంలో సేద్యానికి అనువైన డీజల్, పెట్రోలుతో నడిచే యంత్ర పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. వాటిని కూడా ఉపయోగించి అంతరసేద్యం చేయవచ్చు. కూలీలు అందుబాటులో లేనప్పుడు అంతర సేద్యానికి వనరులు లేనప్పుడు కలుపు మందుల ద్వారా కలుపు నివారించుకోవచ్చు.

విత్తిన వెంటనే వాడే కలుపుముందులు: మినుము, పెసర విత్తిన వెంటనే లేక విత్తిన 1-2 రోజులలో పెండిమీథాలిన్ 30 శాతం (స్టాంపు, పెండిస్టర్ ) 1.0 లీటర్ లేక అల్లాక్లోర్ 50 శాతం 1.5 లీటర్లు 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసినప్పుడు పంట మొక్కలను, పైరు తొలిదశలో మొలిచే కలుపు మొక్కలను చాలా వరకు నివారించవచ్చు. పెండి మిథాలిన్ కలుపు మందు వెడల్పకు మరియు గడ్డిజాతికి చెందిన కలుపు మొక్కలను సమర్ధవంతంగా నివారిస్తుంది. ఈ కలుపు మందులు నేల పై పొరలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే సమర్ధవంతంగా పనిచేస్తాయి.

# లక్షలు కురిపిస్తున్న అంజూరా సాగు..!



ఏళ్ల క్రితం మొదలైన పంట ప్రస్తుతం లక్షలు కురిపిస్తోంది. అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన రమేశ్ నాయుడు తోటి రైతులకంటే వినూత్నంగా ఆలోచించి ఏడేళ్ల క్రితం అంజూరా సాగు మొదలుపెట్టారు. నాలుగు ఎకరాల్లో సాగు ప్రారంభించి.. తొమ్మిది ఎకరాలకు విస్తరించారు. పూర్తి వివరాలు రైతు మాటల్లోనే తెలుసుకుందాం.. 'ఎవ్వరి సలహాలు తీసుకోకుండా.. సొంతంగా మా ఆలోచనతోనే సాగు ప్రారంభించాం. ఇప్పటికీ స్థానికంగా అంజూరా పంటను కేవలం మేము మాత్రమే చేస్తున్నాం. అయితే ఇతర పండ్ల మొక్కలతో పోలిస్తే అంజూరా మొక్కను నాటుకున్న 8 నెలలకే కాపు మొదలవుతుంది. కాబట్టి, స్వల్ప వ్యవధిలోనే రైతు లాభాలు గడించే వీలుంటుంది. ప్రస్తుతం అంజూరాను పండ్లుగా మాత్రమే కాకుండా.. డ్రై ఫ్రూట్స్ మార్చి విక్రయిస్తున్నాం. కిలో డ్రై అంజూరా రూ.800 ధరకు అమ్ముతున్నాం. మార్కెటింగ్లో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా తోట వద్దే పండ్లను అమ్ముతున్నాం. అయితే పండ్ల కంటే డ్రై ఫ్రూట్స్లోనే రైతు అధిక లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వీటికే ఎక్కువ డిమాండ్ ఉంది. నేను సొంతంగా అంటు విధానంలో విత్తన మొక్కలను తయారుచేసి తోటి రైతులకు అందిస్తున్నాను.

డ్రై ఫ్రూట్ కే అధిక ధర: ఎకరా విస్తీర్ణంలో సాగు చేయడానికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు. మొక్కలకు రూ.16-20 వేలు ఖర్చవుతుంది. సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి, రైతుకు పెద్దగా భారం ఉండదు. ఇక కూలీలు, ఎరువులు ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం పెట్టుబడి రూ. 40-50 వేల వరకు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో మొక్కల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్య 14 అడుగుల దూరంతో 520 మొక్కలు నాటుకోవాలి. ఒక్కో మొక్క ధర రూ.35-40 వరకు ఖర్చవుతుంది. అయితే మొక్క ఎదుగుదలలో వేగం కోసం సేంద్రియ ఎరువులు వాడటం ఉత్తమం.

ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో డ్రై, పండ్లతో కలిపి 6-7 టన్నుల దిగుబడి వస్తోంది. కిలో పండ్లకు ధర రూ.100 పలుకుతోంది. డ్రై, పండ్లు కలిపి మొత్తం 4 ఎకరాల్లో రూ.14-16లక్షలు సంపాదిస్తున్నాను. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అధిక దిగుబడి పొందే అవకాశముంటుంది. ఈ పంటకు సీజన్ తో సంబంధం లేదు. మొక్కపై ఎప్పుడూ కాయలు ఉంటాయి. కాబట్టి, రైతు నిరంతరం దిగుబడి పొందవచ్చు. అయితే నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టింగ్ చేస్తే మార్చి నెల వరకు దిగుబడి అధికంగా పొందవచ్చు. కాబట్టి, రైతులు అంజూరా సాగు చేసి అధిక దిగుబడి పొందండి'.


# లక్షలు కురిపిస్తున్న అంజూరా సాగు.!






ఏళ్ల క్రితం మొదలైన పంట ప్రస్తుతం లక్షలు కురిపిస్తోంది. అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన రమేశ్ నాయుడు తోటి రైతులకంటే వినూత్నంగా ఆలోచించి ఏడేళ్ల క్రితం అంజూరా సాగు మొదలుపెట్టారు. నాలుగు ఎకరాల్లో సాగు ప్రారంభించి.. తొమ్మిది ఎకరాలకు విస్తరించారు. పూర్తి వివరాలు రైతు మాటల్లోనే తెలుసుకుందాం.. 'ఎవ్వరి సలహాలు తీసుకోకుండా.. సొంతంగా మా ఆలోచనతోనే సాగు ప్రారంభించాం. ఇప్పటికీ స్థానికంగా అంజూరా పంటను కేవలం మేము మాత్రమే చేస్తున్నాం.అయితే ఇతర పండ్ల మొక్కలతో పోలిస్తే అంజూరా మొక్కను నాటుకున్న 8 నెలలకే కాపు మొదలవుతుంది. కాబట్టి, స్వల్ప వ్యవధిలోనే రైతు లాభాలు గడించే వీలుంటుంది. ప్రస్తుతం అంజూరాను పండ్లుగా మాత్రమే కాకుండా.. డ్రై ఫ్రూట్స్ మార్చి విక్రయిస్తున్నాం. కిలో డ్రై అంజూరా రూ.800 ధరకు అమ్ముతున్నాం. మార్కెటింగ్లో సైతం ఎలాంటి ఇబ్బందీ లేకుండా తోట వద్దే పండ్లను అమ్ముతున్నాం. అయితే పండ్ల కంటే డ్రై ఫ్రూట్స్లోనే రైతు అధిక లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వీటికే ఎక్కువ డిమాండ్ ఉంది. నేను సొంతంగా అంటు విధానంలో విత్తన మొక్కలను తయారుచేసి తోటి రైతులకు అందిస్తున్నాను. డ్రై ఫ్రూట్ కే అధిక ధర: ~రా విస్తీర్ణంలో సాగు చేయడానికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు. మొక్కలకు రూ.16-20 వేలు ఖర్చవుతుంది. సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలి. కాబట్టి, రైతుకు పెద్దగా భారం ఉండదు. ఇక కూలీలు, ఎరువులు ఇతర ఖర్చులన్నీ కలిపి మొత్తం పెట్టుబడి రూ. 40-50 వేల వరకు అవుతుంది. ఎకరా విస్తీర్ణంలో మొక్కల మధ్య 8 అడుగులు, సాళ్ల మధ్య 14 అడుగుల దూరంతో 520 మొక్కలు నాటుకోవాలి.

ఒక్కో మొక్క ధర రూ.35-40 వరకు ఖర్చవుతుంది. అయితే మొక్క ఎదుగుదలలో వేగం కోసం సేంద్రియ ఎరువులు వాడటం ఉత్తమం. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో డ్రై, పండ్లతో కలిపి 6-7 టన్నుల దిగుబడి వస్తోంది. కిలో పండ్లకు ధర రూ.100 పలుకుతోంది. డ్రై, పండ్లు కలిపి మొత్తం 4 ఎకరాల్లో రూ.14-16లక్షలు సంపాదిస్తున్నాను. అయితే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే అధిక దిగుబడి పొందే అవకాశముంటుంది. ఈ పంటకు సీజన్ తో సంబంధం లేదు. మొక్కపై ఎప్పుడూ కాయలు ఉంటాయి. కాబట్టి, రైతు నిరంతరం దిగుబడి పొందవచ్చు. అయితే నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టింగ్ చేస్తే మార్చి నెల వరకు దిగుబడి అధికంగా పొందవచ్చు. కాబట్టి, రైతులు అంజూరా సాగు చేసి అధిక దిగుబడి పొందండి'.


# లెమన్ గ్రాస్ పెంచండి ఆదాయం పెంచుకోండి.!



లెమన్ గ్రాస్ అంటే నిమ్మగడ్డి. లెమన్ గ్రాస్ అనేది నిమ్మ చెట్లకి ఎలాంటి సంబంధం లేదు. అనేక ప్రయోజనాలు ఉన్న ఈ నిమ్మగడ్డి మంచి సువాసన, అందం, ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఈ నిమ్మగడ్డి ఎలాంటి వాతావరణంలో అయిన పెరుగుతుంది. ఈ నిమ్మగడ్డి వంటలో కూడా వాడుతారు. ప్రకృతిసిద్ధగా పెరిగే పంటలో లెమన్ గ్రాస్ ఒకటి. నిమ్మగడ్డిని మొదటిలో భూటాన్లో పండించే వాళ్ళు, దీనిలో అనేక ఉపయోగాలు చూసి ఇపుడు మన దగ్గర కూడా పండిస్తున్నారు.లెమన్ గ్రాస్ సన్నగా, 3 నుంచి 4 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. ఫిబ్రవరి నుంచి జూలై నెలలో లెమన్ గ్రాస్ పంట వేస్తారు. ఈ పంట ఒక సంవత్సరంలో 2 నుంచి 3 కోతలు వరకు పండించుకోవచ్చు. పంట వేసిన నాలుగు నెలల తర్వాత పంట కోస్తారు. పంటకు వచ్చిందని తెలుసుకోనికి దానిని కట్ చేసి వాసన చూడాలి. వాసన మచిగా వస్తే పంట బాగా వస్తుంది. లెమన్ గ్రాస్ రుచి చాలా ఘాటుగా ఉంటుంది.లెమన్ గ్రాస్ పంటతో చాలా లాభాలు ఉంటాయి. ఒక మొక్క ధర రెండు రూపాయలు, ఒక ఎకరంలో 5వేల మొక్కలు నాటవచ్చు. ఒక ఎకరంకి 15 వేల ఖర్చు అవుతుంది. ఒకసారి నాటితే 6 నుంచి 7 సంవత్సరాల వరకు ఉంటాయి. ఒక సంవత్సరం పెట్టుబడి పెడితే మళ్ళీ పెట్టుబడి పెట్టె అవసరం ఉండదు. ఒక ఎకరాకు ఏటా రూ.50వేల వరకు ఆదాయం వస్తుంది.లెమన్ గ్రాస్ నుంచి ఆయిల్, కాస్మొటిక్స్, సోప్స్, ఆయిల్స్, మెడిసిన్స్, పర్ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెషనర్స్, డియోడరెంట్ తయారు చేస్తారు. లెమన్ గ్రాస్ ఆయిల్కు మార్కెట్లో చాల డిమాండ్ ఉంది కిలోకు రూ.1500 ఉంటుంది. లెమన్ గ్రాస్ లో సీ, డీ, ఈ విటమిన్లు ఉండటంతో రోగ నిరోధక శక్తి పెరగడంలో సహాయపడుతుంది.లెమన్ గ్రాస్ ఔషధాలు తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్క నొప్పి, వాపు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దీనిలో అనేక యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఈ మొక్కలను ఆర్థరైటీస్ వ్యాధికి ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఒత్తిడి, ఆందోళనకు గురైనప్పుడు లెమన్ గ్రాస్ టీ తాగితే ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వాసన పీల్చడం వల్ల మనస్సుకు ప్రశాంతత అనిపిస్తుంది. నిమ్మ గడ్డి అజీర్ణం, మలబద్ధకం, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

# భుజబలం కాపాడుకుందాం..!

# నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!!

**మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది.**



మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.

### ప్రధాన సమస్యలు ఇవే..

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

### ఫ్రోజెన్ షోల్డర్

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

**లక్షణాలు**

భుజం బిగుసుకుపోవడం.
కదలికలు తగ్గిపోవడం.
నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
చేతులు కదిలించలేని పరిస్థితి.
స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

నిర్ధారణ పద్ధతి

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

**చికిత్సా విధానం**

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

### షోల్డర్ డిస్‌లొకేషన్

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది.

నిర్ధారణ పద్ధతి

ఎంఆర్ఐ ద్వారా గుర్తించవచ్చు.

**లక్షణాలు**

భుజంలో తీవ్రమైన నొప్పి.
చెయ్యి పైకెత్తలేక పోవడం.
చేతిని కదపలేకపోవడం.
బరువులు లేపలేకపోవడం.
వ్యాయామం చేయలేకపోవడం.
ఆటలు ఆడలేకపోవడం.

**చికిత్సా విధానం**

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

### షోల్డర్ ఆర్థరైటిస్

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

**లక్షణాలు**

క్రమంగా భుజం నొప్పి పెరగడం.
కదలికలు తగ్గిపోవడం.
భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.
రోజువారీ పనులకు ఇబ్బంది.
నిద్రలో భరించలేని నొప్పి.

**నిర్ధారణ పద్ధతి**

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానం**

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.

### రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల విల్లాడి పోతారు.

**నిర్ధారణ పద్ధతి**

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

**చికిత్సా విధానం**

భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్టు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

**ఇవీ జాగ్రత్తలు**

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.

క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి.

వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం.

ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.

## ముప్పై దాటితే..



మహిళ జీవితంలో ముప్పై ఓ మైలురాయి. ఆ అంకెను దాటితే నవ యవ్వనం నుంచి ప్రౌఢత్వం వైపు తొలి అడుగు పడినట్టే. ఇదే అదునుగా భావించి శరీర వ్యవస్థ తిరుగుబాటు చేస్తుంది. చర్మం తొలి ఫిరంగి పేలుస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. వృద్ధాప్య ఛాయలూ మొదలవుతాయి. ఇప్పటి వరకూ రకరకాల స్నానపు సబ్బులు వాడే ఉంటారు. ఇక నుంచి అవన్నీ బంద్. వాటిలోని రసాయనాలు మీ చర్మంలోని మృదుత్వాన్ని లాగేసుకుంటాయి. ఫేస్‌వాష్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయండి. సంప్రదాయ లేపనాలూ మంచే చేస్తాయి. మునుపటి నిగారింపు తగ్గిపోతూ వస్తుంది. ఆందోళన పడాల్సిన విషయమే ఇది. అలా అని, భయపడాల్సిన అవసరం లేదు. శరీరాన్ని మరింత తేమగా ఉంచడం ద్వారా.. పాత మెరుపును నిలబెట్టుకోవచ్చు. పండ్ల రసాలు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ.. తరచూ తీసుకోండి. మొక్కుబడిగా తినడం కాదు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోండి. ప్రొటీన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వండి. చక్కెర మోతాదుకు కోత తప్పదు. దురలవాట్లు ఉంటే వెంటనే వదిలించుకోండి. ఆఫీస్ డెడ్‌లైన్‌లు, కుటుంబ బాధ్యతలు, వెబ్‌సిరీస్‌లు.. కారణం ఏదైతేనేం నిద్ర వేళ బాగా తగ్గిపోతున్నది. మనం నిద్రలో ఉన్నప్పుడే చర్మం తనకు తాను మరమ్మతులు చేసుకుంటుంది. కాబట్టి, నిద్రకు తగినంత సమయం కేటాయించండి. బయటికి వెళ్తున్నప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోండి. ఇవి అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని కాపాడతాయి. పార్టీ నుంచో, ఫంక్షన్ నుంచో రావడం ఎంత ఆలస్యమైనా సరే.. మేకప్‌తో పడుకోకండి. దాంతోపాటే, మనసు మీద భారం పెంచుకోవద్దు.

## ఆహారంలో మార్పులు చేసుకోండి..

## మధుమేహానికి దూరంగా ఉండండి..



మన బంధుమిత్రుల్లో చాలామంది.. ప్రీడయాబెటిస్, డయాబెటిస్‌తో బాధపడటం గమనిస్తూ ఉంటాం. అనారోగ్యకరమైన ఆహారం, జీవన శైలిలో నాణ్యత లోపించడం వల్ల తలెత్తే వ్యాధి ఇది. రక్తంలో చక్కెరను నియంత్రించడమే లక్ష్యంగా.. ఆహారంలో మార్పులు చేసుకుంటే మధుమేహం పెద్దగా బాధించదు.

**సమతుల ఆహార**

డయాబెటిస్ లక్షణాలు కనిపించగానే చాలామంది కార్బొహైడ్రేట్లు తగ్గించుకోవడం మీద దృష్టిపెడతారు. అంతేకానీ, స్థూల పోషకాల గురించి ఏమాత్రం ఆలోచించరు. కార్బొహైడ్రేట్లు తగ్గించుకున్నా, దానికి తగినట్టు ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. ఇన్సులిన్, థైరాక్సిన్ లాంటి హార్మోన్ల ఉత్పత్తికి కొవ్వులు చాలా అవసరం. కాబట్టి సరైన కొవ్వు పదార్థాలు తీసుకుంటేనే.. అవి చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. అదే సమయంలో రిఫైన్డ్ నూనెలు, జంక్‌ఫుడ్, ప్రాసెస్ చేసిన చిరుతిళ్ల లాంటి చెడు కొవ్వులను దూరం పెట్టాలి. వాటికి బదులుగా గింజలు, మొలకలు, గానుగ నూనెలు లాంటి మంచి కొవ్వులను భోజనంలో భాగం చేసుకోవాలి.

**అతిగా ఆరగించవద్దు**

అవసరమైన దానికంటే ఎక్కువ తినడం వల్ల శరీరం.. ప్రత్యేకించి క్లోమగ్రంథి ఎక్కువగా అలసిపోతుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇన్సులిన్ సంబంధ సమస్యల కు అంటుకడుతుంది. రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉండాలంటే.. ఆహార పరిమాణం మీద నియంత్రణ తప్పదు.

**బాగా నమిలి మింగాలి**

తిండి పరిమాణాన్ని అదుపులో ఉంచుకోవాలంటే ఆహారాన్ని నెమ్మదిగా నమిలి మింగాలి. దీనివల్ల చక్కెర స్థాయిలు తొందరగా పెరగవు. అరగని ఆహారాన్ని పొట్టలోకి నెట్టేస్తే.. దానిని పక్వం చేయడానికి జీర్ణాశయం మరిన్ని ఎంజైములు, ఆమ్లాలు, ఇన్సులిన్ లాంటివాటిని విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**వ్యాయామం**


చురుకుదనం లోపించిన జీవనశైలి చిన్న వయసులోనే డయాబెటిస్‌కు దారితీస్తుంది. అదే వ్యాయామం చేస్తే శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. మన శరీరంలోని కోట్లాది కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందేలా చేస్తుంది.

ఉదయం నడక మొదలుకుని రోజూ కనీసం అరగంట వ్యాయామానికి కేటాయించాలి. ధనురాసనం, భుజంగాసనం లాంటి యోగ భంగిమలు డయాబెటిస్ నివారణలో ఉపయోగకరంగా ఉంటాయి.

**బాదంతో కలిపి..**

పండ్లు అదే పనిగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. రోజూ ఒక గిన్నె బొప్పడిపండు ముక్కలు కానీ, ఓ మోస్తరు యాపిల్ కానీ తీసుకోవాలి. వాటిని బాదం లాంటివాటితో కలిపి తింటే శరీరంలో ఫ్రక్టోజ్ విడుదలనూ నియంత్రిస్తాయి. అదే ఎక్కువ పండ్లు ఒకేసారి తీసుకుంటే శరీరం ఫ్రక్టోజ్‌ను శోషింపజేసుకోవడం ఇబ్బంది అవుతుంది. ఇది పొట్టకు సమస్యగా మారుతుంది. అంతిమంగా మధుమేహానికి దారితీస్తుంది.

## చేపతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలివే..!



చేప తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మాంసాహారులు చేపను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ అబ్రర్ ముల్తానీ పేర్కొన్నారు. చేప శరీరానికి అవసరమైన శక్తిని ఇవ్వడంతో పాటు హైక్వాలిటీ ప్రొటీన్‌ను అందిస్తుంది. సాల్మన్, ట్యూనా సార్డినెస్, ట్రూట్ వంటి చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీర ఎదుగుదల, ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. నిత్యం చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి తక్షణ శక్తి సమకూరడంతో పాటు మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. మానవ మెదడు, కండ్ల ఆరోగ్యానికీ చేపను తీసుకోవడం మేలు చేస్తుంది. శారీరక శక్తిని ఇవ్వడంతో పాటు మానసిక ఆరోగ్యానికీ చేప చేవనిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫిష్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం ద్వారా సమకూరే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

చేపలో ఒమెగా 3 ఆమ్లాలు
మానసిక ఆరోగ్యం మెరుగుదల
హై క్వాలిటీ ప్రొటీన్
విటమిన్ డీ
కంటి చూపు మెరుగుదల
హృద్రోగాలకు చెక్
ఒత్తైన జుట్టు

# నల్లమలలో జంగిల్ సఫారీ..

## అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్తరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రామాస్‌టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే సెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

# మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

**ముఖ్యాంశాలు**

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

**ఎలా చేరుకోవాలి**


మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

**ఎక్కడ ఉండాలి**

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.


# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

## ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. ఢిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి